S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 22 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 25 అక్టోబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |


# బస్సు బుగ్గి!

## 19 మంది సజీవ దహనం

### కర్నూల్ జిల్లాలో ఘోర ప్రమాదం.. ఏపీ, తెలంగాణలో విషాదం

బైక్‌ను ఢీకొనడంతో చెలరేగిన మంటలు

తెల్లవారుజాము 3.30గంటల ప్రాంతంలో ప్రమాదం



- కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద ఘటన
- ప్రమాద సమయంలో బస్సులో 41మంది ప్రయాణికులు
- వేమూరి కావేరి ట్రావెల్స్‌బస్సుగా గుర్తింపు
- ప్రమాదంపై ప్రధాని, రాష్ట్రపతి, తెలుగు రాష్ట్రాల సీఎంల దిగ్భ్రాంతి
- మృతులకు రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటన

యాటకందని విషాదం.. తెల్లవారు జామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంట ల్లో బస్సు తగలుబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషా దం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరిగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని బూడిదయ్యింది. బస్సులోనే ఈ 19మంది సజీవ దహనం అయ్యారు. తాము ఎక్కిన బస్సే శ్మశానవాటికి అవుతుందని... అందు లో తాము సజీవ దహనం అవుతామని ఊహించని ఘటన ఇది.





శుక్రవారం తెల్లవారుజాము సుమారు 2-3 గంటల సమయం. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తోంది. తాము వెళ్లాల్సిన చోటుకి సురక్షితంగా చేరుకుంటామనే నమ్మకంతో ప్రయాణికులు అంతా గాఢ నిద్రలో మునిగిపోయారు. ఒక్కసారిగా అనుకోని ప్రమాదం.. బైక్‌ను ఢీకొనడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు తేరుకునేలోపే మంటలు వ్యాపించి పొగ కమ్మేసింది. ఏం చేయాలో పాలుపోని స్థితిలో బస్సులోని అద్దాలు పగలగొట్టి కొందరు కిందకు దూకేశారు. మరికొందరు బస్సులోనే అగ్నికి ఆహుతైపోయారు. కర్నూలు శివారు చిన్నటేకూరులో శు క్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణమైన ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది.



వివరాలు 2వ పేజీలో



# జర్నలిస్టుల హామీలు ఏమయ్యాయో!?

- ఆకర్షణీయమైన హామీలు ఇచ్చి నెరవేర్చని ప్రజాపాలన ప్రభుత్వం
- పైగా నిందలు, దాడులు, అవహేళన చేస్తున్న ప్రజాపాలన సారథి
- కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్న జర్నలిస్టులు




వివరాలు 5వ పేజీలో

# సెక్యూరిటీ లేకుండా చిక్కడపల్లికి రాగలవా?




నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా రేవంత్!

బాకీ కార్డు విడుదల సందర్భంగా హరీష్ విమర్శలు 03

# అంగన్‌వాడీలకు సక్రమంగా సరకులు

సంక్షేమశాఖ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు



03

# బరిలో నిలిచింది 58మంది

- 23 నామినేషన్ల ఉపసంహరణ
- తేలిన జూబ్లీహిల్స్ అభ్యర్థుల లెక్క
- నియోజకవర్గంలో 4,01,365 ఓటర్లు
- వివరాలు వెల్లడించిన రిటర్నింగ్అధికారి




జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎ న్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరిగే ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నట్లు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులు అర్హత పొందారు. వారిలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా.. 58 మంది పోటీలో ఉ న్నట్లు ఆర్వో వెల్లడించారు. ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి.

**హైదరాబాద్, అక్టోబర్ 24:** ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014 ఎన్నికల్లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది పోటీపడగా.. 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారిలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. అయితే,

మిగతా 3 లో



# ఆ పోలీసు 4 సార్లు రేప్ చేశాడు

04

## అరచేతిపై సూసైడ్ నోట్ రాసిన మహిళా డాక్టర్

మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఓ మహిళా డాక్టర్ ఆత్మహత్య చేసుకున్నది. అయితే ఆమె తన అరచేతిలో సూసైడ్ నోట్ రాసుకున్నది. గడిచిన అయిదు నెలల్లో ఓ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ నాలుగు సార్లు అత్యాచారం చేసినట్లు ఆ నోట్‌లో రాసిందామె.

25-10-25 Samayam_Layout 1 10/25/2025 4:15 AM Page 2



# బస్సు బుగ్గి!



## 19మంది సజీవ దహనం.. కర్నూల్‌జిల్లాలో ఘోర ప్రమాదం

- బైక్‌ను ఢీకొనడంతో చెలరేగిన మంటలు
- తెల్లవారుజాము 3.30గంటల ప్రాంతంలో ప్రమాదం
- కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద ఘటన
- ప్రమాద సమయంలో బస్సులో 41మంది ప్రయాణికులు
- వేమూరి కావేరి ట్రావెల్స్‌బస్సుగా గుర్తింపు
- ప్రమాదంపై ప్రధాని, రాష్ట్రపతి, తెలుగు రాష్ట్రాల సీఎంల దిగ్భ్రాంతి
- మృతులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

కర్నూలు : మాటకందని విషాదం..తెల్లవారు జామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంటల్లో బస్సు తగలుబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరిగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని బూడిదయ్యింది. బస్సులోనే ఈ 19మంది సజీవ దహనం అయ్యారు. తాము ఎక్కిన బస్సే శ్మశానవాటికి అవుతుందని...అందులో తాము సజీవ దహనం అవుతామని ఊహించని ఘటన ఇది. శుక్రవారం తెల్లవారుజాము సుమారు 2-3 గంటల సమయం. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తోంది. తాము వెళ్లాల్సిన చోటుకి సురక్షితంగా చేరుకుంటామనే నమ్మకంతో ప్రయాణికులు అంతా గాఢ నిద్రలో మునిగిపోయారు. ఒక్కసారిగా అనుకోని ప్రమాదం.. బైక్‌ను ఢీకొనడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు తేరుకునేలోపే మంటలు వ్యాపించి పొగ కమ్మేసింది. ఏం చేయాలో పాలుపోని స్థితిలో బస్సులోని అద్దాలు పగలగొట్టి కొందరు కిందకు దూకేశారు. మరికొందరు బస్సులోనే అగ్నికి ఆహుతైపోయారు. కర్నూలు శివారు చిన్నటేకూరులో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ దారు-ణమైన ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది. భయానకమైన ఘటనా స్థలి దృశ్యాలు ప్రమాద స్థాయిని కళ్లకు కడుతున్నాయి. కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపడేలా చేసింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 41 మంది ప్రయాణికులు కలిపి మొత్తం 43 మంది ఉన్నారు. వీరిలో 19 మంది సజీవ దహనం కాగా.. 22 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. డ్రైవర్లలో ఒకరు పరారవగా.. మరొకరు పోలీసుల అదుపులో ఉన్నారు. బస్సు బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు ఢీకొన్న తర్వాత ద్విచక్రవాహనదారుడు కిందపడిపోయాడు. బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఆ సమయంలో బైక్‌లోని పెట్రోల్ లీక్ అవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకొని హాహాకారాలు చేస్తూ కొందరు బయటపడగా, పలువురు మంటల్లోనే చిక్కుకున్నారు.. పోలీసులకు సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం.

ప్రమాదం నుంచి రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్‌కుమార్, అఖిల్, జష్మిత, అకీర, రమేష్, జయసూర్య, సుబ్రహ్మణ్యం బయటపడ్డారు. హిందూపూర్‌కు చెందిన నవీన్ అనే యువకుడు బస్సు ప్రమాదంలో గాయాలైన వారిని ఆరుగురిని తన కారులో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమారెడ్డి బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి ఆగారు. పోలీసులకు ఆమె సమాచారం అందించడంతో వెంటనే వారు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## దుర్ఘటనపై చంద్రబాబు సీరియస్

### ప్రమాదానికి నిర్లక్ష్యం కారణమైతే చర్యలు తప్పవు
### అధికారులు, మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్
### బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీపై చర్యలకు ఆదేశం

**అమరావతి :** కర్నూలు బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు.అన్ని జిల్లాల్లో బస్సుల్లో సాంకేతిక తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు ఆదేశాలు జారీచేశారు. ప్రమాదానికి కారణం.. నిర్లక్ష్యమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ బస్సు యాజమాన్యానికి సీఎం హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యత, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం త్వరితగతిన అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షిస్తున్నారని సీఎంకు తెలియజేశారు మంత్రి. అలాగే ప్రమాదానికి గురైన ప్రైవేట్ బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

## బస్సు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు 2లక్షలు, క్షతగాత్రులకు 50వేల పరిహారం


**న్యూఢిల్లీ, అక్టోబర్ 24:** కర్నూల్ జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ టూ బెంగళూరుకు వెళ్తోన్న కావేరీ ట్రావెల్స్ బస్సు చిన్నటేకూరులో బైకును ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉండగా, అందులో బైకర్‌తో పాటు 20మంది చనిపోయినట్లు సమాచారం. ఘటనలో బస్సు పూర్తిగా దగ్ధమైంది.అయితే, బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు కుటుంబాలకు ప్రగాఢ సాన-ుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ. 50వేల చొప్పున పరిహారం ప్రకటించారు. బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా స్పందించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు.

## ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి

**అమరావతి :** కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్రంగా కలచివేసిందని చెప్పారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో శుక్రవారం వేకువజామున మంటలు చెలరేగాయి. బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి 19 మంది సజీవ దహనమయ్యారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## బస్సు దుర్ఘటనపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దిగ్భ్రాంతి

**హైదరాబాద్ :** కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనపై తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం.. రహదారులపై భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని తెలియజేస్తోందన్నారు. ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో శుక్రవారం వేమూరి కావేరి మంటలు చెలరేగాయి. బైక్‌ను బస్సు ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి 19 మంది సజీవ దహనమయ్యారు.





## ట్రావెల్స్ అక్రమాలు

### డయ్యూ డమన్లో రిజస్టేష్ర్..ఆల్టరేషన్
### సీటింగ్ బస్సును స్లీపర్ బస్సుగా మార్పు
### తెలుగు రాష్ట్రాల్లో తిప్పుతూ దందా

**హైదరాబాద్ :** కర్నూలు బస్సు ప్రమాద ఘటనలో 19 మందిని విగత జీవులుగా చేసిన వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమ బాగోతం తేటతెల్లం అయ్యింది. ఆ సంస్థ నిర్వహించిన ఈ బస్సు సీటింగ్ క్యారీయరే కానీ స్లీపర్ సర్వీస్ కాదని తేలింది. వేమూరి కావేరి ట్రావెల్స్ పేరిట హైదరాబాద్, చెన్నై, బెంగళూరు విశాఖపట్నం రూట్‌లలో టూరిస్టు పర్మిషన్లతో పర్యాటక ప్రాంతాలకు బస్సులను తిప్పే సంస్థగా నమోదైంది. తెలంగాణకు చెందిన హెబ్రాన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ బస్సును 2018లో కొనుగోలు చేసి 2023 వరకు నిర్వహించింది. ఆ తర్వాత వేమూరి వినోద్ కమార్ ఈ బస్సును కొనుగోలు చేసి తీసుకుని కేంద్ర పాలిత ప్రాంతమైన డయ్యూ డామన్‌లో తిరిగి రిజిస్ట్రేషన్ చేశారు. ఇక్కడే వేమూరి కావేరి సంస్థ అక్రమానికి తెరలేపింది. తెలుగు రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేస్తే అధికారులు కొంత కఠినంగా ఉంటారన్న అంచనాతో డయ్యూ డామన్‌లో చేశారు. వాస్తవానికి ఈ సంస్థ ప్రధాన కార్యాయం ప్రకాశం జిల్లా ఒంగోలులో ఉంది. డయ్యూ డామన్‌లో ఆల్ ఇండియా పర్మిట్ తీసుకున్న కావేరి ట్రావెల్స్ .. ఒడిశాలోని రాయగడలో అల్టేష్రన్, ఫిట్‌నెస్ చేయించుకున్నారు. రాయగడ అధికారులు అల్టేష్రన్, ఫిట్‌నెస్ మంజూరు చేసేటప్పుడు బస్సు సామర్థ్యం, సీటింగ్ వివరాలను స్పష్టంగా పొందుపరిచారు. కేవలం ప్రమాదానికి గురైన బస్సుకు 43 సీట్ల సీటింగ్ పర్మిషన్ మాత్రమే ఇచ్చారు. కానీ కావేరి ట్రావెల్స్ సంస్థ స్లీపర్ క్యారీయర్‌గా మార్చింది. ఇలా మార్చడం బస్సు సామర్థ్యాన్ని అధిగమించడమే. డయ్యూ డామన్‌లో సీటింగ్ సామర్థ్యం ఉన్న బస్సు రవాణా పన్ను ఒక్క సీటుకు రూ.450 మాత్రమే అదే స్లీపర్ సీటు అయితే రూ.800 అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ ఛార్జీలు చాలా ఎక్కువ. తెలుగు రాష్ట్రాల్లో ఒక్క సీటుకు రూ.4500 పన్ను చెల్లించాలి. అదే స్లీపర్ సీటుకు అయితే రూ.12వేల చొప్పును ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించాలి. ఇలా ట్యాక్స్‌లను ఎగవేసేందుకే వేమూరి కావేరి ట్రావెల్స్ సంస్థ అక్రమ రిజిస్ట్రేషన్, ఆల్టేష్రన్ చేయించింది.

## కర్నూలు బస్సు ప్రమాదంలో ఇద్దరు టెక్కీల మృతి

### ఒకరు ఎపివాసి కాగా..మరొకరు తెలంగాణ వాసి
### ఇద్దరు అమ్మాయిలూ బెంగుళూరులో పని

**హైదరాబాద్ :** కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదం తీవ్ర విషాదం నింపింది. ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు మృతిచెందారు. ఏపీలోని బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం పూసపాడుకు చెందిన గన్నమనేని ధాత్రి (27), తెలంగాణలోని యాదాద్రి జిల్లా గుండాల మండలం వస్తకొండూరుకు చెందిన అనూషరెడ్డి చనిపోయారు. వీరిద్దరూ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నారు. ధాత్రి ఇటీవల హైదరాబాద్‌లోని పెదనాన్న ఇంటికి వచ్చారు. అక్కడి నుంచి బెంగళూరు వెళ్లేందుకు గురువారం రాత్రి వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న ధాత్రి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతురాలి తల్లి వాణి, బంధువులు సంఘటనా స్థలానికి బయలుదేరి వెళ్లారు. ధాత్రి మృతికి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. యాదాద్రి జిల్లాకు చెందిన అనూషరెడ్డి దీపావళికి స్వగ్రామానికి వచ్చి గురువారం రాత్రి బెంగళూరుకు బయల్దేరారు. ఖైరతాబాద్‌లో బస్సు ఎక్కి ఈ దుర్ఘటనలో మృతిచెందారు. అనూష మృతితో ఆమె తల్లిదండ్రులు కన్నీమున్నీరవుతున్నారు. బస్సు ప్రమాదంలో మృతిచెందిన మరికొందరిని గుర్తించాల్సి ఉంది.

## కావేరి బస్సుపై తెలంగాణలో 16 చలాన్లు

### పెండింగ్‌లో రూ.23,120 ఫైన్లు
### అనేక ఉల్లంఘన కేసులు ఉన్నట్లు గుర్తింపు

**హైదరాబాద్ :** కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటన అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదానికి గురైన బస్సుపై తెలంగాణలో 16 చలాన్లు ఉన్నాయి. రూ.23,120 ఫైన్లు పెండింగ్‌లో ఉన్నాయి. 2024 జనవరి 27 నుంచి 2025 అక్టోబరు 9 వరకు ఈ బస్సు 16 సార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినట్లు తెలిసింది. 9 సార్లు నో ఎంట్రీ జోన్‌లోకి ప్రవేశించడంతో జరిమానాలు పడ్డాయి. హైస్పీడ్, డేంజరస్ డ్రైవింగ్ ఉల్లంఘనల పైనా చలాన్లు పడినట్లు తెలిసింది. ప్రమాదానికి గురైన బస్సు 9490 నంబరుతో రిజిస్టర్ అయినట్లు ఏపీ రవాణా శాఖ వెల్లడించింది. ఈ బస్సు ఫిట్‌గానే ఉందని, బైక్‌ను బలంగా ఢీకొట్టడం వల్లే బస్సులో మంటలు వచ్చాయని తెలిపింది. 'కావేరి ట్రావెల్స్ పేరిట రిజిస్ట్రేషన్ చేసి బస్సు నడుపుతున్నారు. 2018 మే 2న బస్సును డామన్ డయ్యూలో రిజిస్ట్రేషన్ చేశారు. ఈ బస్సుకు 2030 ఏప్రిల్ 30 వరకు టూరిస్ట్ పర్మిట్ జారీ అయ్యింది. ప్రమాదానికి గురైన బస్సు ఫిట్‌గా ఉంది. 2027 మార్చి 31 వరకు ఫిట్‌నెస్ ఉంది. 2026 ఏప్రిల్ 20 వరకు బస్సుకు ఇన్సూరెన్స్ ఉంది. బైక్‌ను బలంగా ఢీకొట్టడం వల్లే బస్సులో మంటలు వచ్చాయి. అన్ని కోణాల్లో పూర్థిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నాం. దర్యాప్తు నివేదిక మేరకు భవిష్యత్తులో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం అని రవాణా శాఖ పేర్కొంది.2024 జనవరి 27 నుంచి 2025 అక్టోబరు 9 వరకు ఈ బస్సు 16 సార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినట్లు తెలిసింది. 9 సార్లు నో ఎంట్రీ జోన్‌లోకి ప్రవేశించడంతో జరిమానాలు పడ్డాయి. హైస్పీడ్, డేంజరస్ డ్రైవింగ్ ఉల్లంఘనల పైనా చలాన్లు పడినట్లు తెలిసింది. అయితే ఇప్పటి వరకు వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు యజమాన్యం ఇంక స్పందించిక పోవడం అనేక అనుమానాలకు దారి తీస్తోంది.

## బస్సు ప్రమాదంలో ఆచూకీలేని తల్లీకొడుకు

**పటాన్‌చెరు :** కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నుంచి బయలుదేరిన వారు ఇద్దరు ఉన్నారు. బెంగళూరుకు చెందిన తల్లీ కుమారులు పిలోమి నాన్ బేబీ(64), కిషోర్ కుమార్(41) ఇటీవల దీపావళి పండగకు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని కృషి డిఫెన్స్ కాలనీలోని బంధువు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రాము ఇంటికి వచ్చారు. గురువారం సాయంత్రం పటాన్‌చెరు అంబేడ్కర్ కూడలి వద్ద వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కి బెంగళూరు బయలుదేరారు. అయితే ఈ లోపే చిన్నటేకూరు వద్ద బస్సు ప్రమాదానికి గురవడంతో వీరు క్షేమంగా ఉన్నారా లేదా? అనేది తెలియడం లేదు. వారి ఆచూకీ కనుక్కునేందుకు రాము దంపతులు కర్నూలుకు బయలుదేరి వెళ్లారు.

## కాలిన బస్సును తొలగించే క్రమంలో అపశృతి

### క్రేన్ పక్కకు ఒరగడంతో డ్రైవర్‌కు గాయాలు


**కర్నూలు :** కర్నూలు శివారులోని చిన్నటేకూరు సమీపంలో బస్సు ప్రమాదం జరిగిన స్థలంలో మరో దుర్ఘటన చోటు చేసుకుంది. ప్రమాదానికి గురైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును పక్కకు తీస్తుండగా క్రేన్ బోల్తా పడింది. ఈ ఘటనలో క్రేన్ డ్రైవర్‌కు గాయలయ్యాయి. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాలిన బస్‌ఉను తప్పించేందుకు క్రేన్‌ను రప్పించారు. అయితే బస్సును తీసే క్రమంలో ఒక్కసారిగా క్రేన్ పక్కకు ఒరిగింది. దీంతో డ్రైవర్‌కు గాయాలు అయ్యాయి. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు శుక్రవారం తెల్లవారు జామున ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. బైకును ఢీ కొని మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు.

25-10-25 Samayam_Layout 1 10/25/2025 4:15 AM Page 3



# జూబ్లీహిల్స్ బరిలో 58 మంది అభ్యర్థులు

- తుది జాబితా ప్రకటన
- నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు



**హైదరాబాద్, అక్టోబర్ 24:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరిగే ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నట్టు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులు అర్హత పొందారు. వారిలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా.. 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడించారు. ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014 ఎన్నికల్లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది పోటీపడగా.. 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారిలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. అయితే, ఆయన మరణంతో ఉప ఎన్నిక రావడంతో ఈసారి పోటీలో ప్రధాన పార్టీలతోపాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు బరిలోకి దిగారు. పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలవ్వడం చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ల పరిశీలనతోపాటు ఉపసంహరణ వరకు క్షణక్షణం ఉత్కంఠను రేకెత్తిస్తున్న ఈ ఉపఎన్నికలో చివరకు 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. పలువురు అభ్యర్థులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను తమ ఉద్యమానికి వేదికగా మలచుకునేందుకు, తమ సమస్యలను ఫోకస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వివిధ కారణాలు పేర్కొంటూ నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలుకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు, ఇతరులు రూ.10 వేలు చెల్లించిమరీ నామినేషన్లు వేశారు. ప్రధానంగా ప్రాంతీయ రింగు రోడ్డు భూసేకరణ నిర్వాసితులు ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వేశారు. 12 మంది ప్రస్తుతం రంగంలో ఉన్నారు. యాచారం ఫార్మాసిటీ భూ నిర్వాసితులు 10 మంది దాఖలు చేశారు. తగిన పరిహారం ఇవ్వలేదని, భూములు తిరిగి అప్పగించాలనేది వారి డిమాండ్. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఒక సామాజిక వర్గం తరఫున 10 మంది నామినేషన్ వేశారు. ఉద్యోగ నియామక ప్రకటనలు లేవని నిరసిస్తూ నిరుద్యోగ జేఏసీ తరఫున 13 మంది నామినేషన్లు సమర్పించారు. పింఛన్లు సక్రమంగా రావడం లేదని పెన్షన్‌దారుల తరఫున 9 మంది సీనియర్ సిటిజన్లు నామినేషన్లు వేశారు. తెలంగాణ ఉద్యమకారుల తరఫున ఒకరు సమర్పించారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ ప్రకటించారు. ఉపఎన్నికపై శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత జూబ్లీహిల్స్‌లో 2,383 మంది ఓటర్లు పెరిగారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు రూ.2.84 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. రూ.3.69 లక్షల విలువ చేసే 512 లీటర్ల మద్యం పట్టుబడింది. ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు ఉన్నందున ఒక్కో పోలింగ్ బూత్‌లో.. నాలుగు బ్యాలెట్ యూనిట్స్, ఒక వీవీ ప్యాట్ వినియోగిస్తాం అని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా సరకులు

- సంక్షేమశాఖ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు



**హైదరాబాద్, అక్టోబర్ 24 :** అంగన్వాడీ కేంద్రాలకు సరకుల సరఫరా నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనే, బాలామృతం, మురుకులు, బియ్యం సరఫరాపై జిల్లాల వారిగా మంత్రి సీతక్క సమీక్ష చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల ప్రగతిని మంత్రి సీతక్క సమీక్షించారు. పలు జిల్లాల్లో సరకుల సరఫరా ఆశించిన మేర లేకపోవడంపై కాంట్రాక్టర్లపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో మాదిరిగా సరకుల సప్లైయర్స్ వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సరకుల సరఫరాలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆజ్ఞాపించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకారం అందించడంలో రాజీ పడేది లేదని మందలించారు. లబ్ధిదారులకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హుకుం జారీ చేశారు. చిన్నారుల సంరక్షణ విషయంలో అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. చిన్నారులు అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన సమయం నుంచి వారు వెళ్లే వరకు సిబ్బంది బాధ్యత వహించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, తాగు నీటి సదుపాయం, టాయిలెట్ సౌకర్యాల కల్పన పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని మార్గనిర్దేశర చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య, హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెల కనీసం ఒక చిన్నారి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు మంత్రి సీతక్క. ప్లే స్కూళ్లకు ధీటుగా అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయనే భరోసాను తల్లిదండ్రులకు కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా అధికారులు ప్రతి నెలా ప్రోగ్రెస్ రిపోర్టులు పంపించాలని ఆజ్ఞాపించారు. అంగన్వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ ఉండాలని సూచించారు. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి బాల్య వివాహాలు జరుగకుండా చూడాలని దిశానిర్దేశర చేశారు. ఈ సమీక్షలో మంత్రి సీతక్కతోపాటు ఆ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌తో నారా రోహిత్ భేటీ

### పెళ్లికి ఆహ్వానిస్తూ పత్రిక అందచేత

**హైదరాబాద్,అక్టోబర్ 24:** టాలీవుడ్ యంగ్ హీరో నారా రోహిత్ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తన వివాహానికి రావాలని సీఎంను ఆహ్వానించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నారా రోహిత్ – శిరీషల వివాహం ఈ నెల అక్టోబర్ 30న హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ వివాహ వేడుకలను ఏకంగా నాలుగు రోజుల పాటు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు నారా కుటుంబం ఏర్పాట్లు చేస్తోంది.

# పోచారంలో ప్రహరీ తొలగింపు

### హైడ్రా చర్యలతో స్థానికుల ఆనందం

**హైదరాబాద్,అక్టోబర్ 24:** ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నది. ఈ ఏడాది కాలంలో ఇప్పటి వరకు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో సుమారు రూ.60 వేల కోట్ల విలువైన వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంది. చెరువులు, కుంటలకు కబ్జాదారుల నుంచి విముక్తి కల్పించి పునరుద్ధరిస్తున్నది. గ్రేటర్ హైదరాబాద్ పోచారంలో అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను శుక్రవారం హైడ్రా తొలగించి 8 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించింది. 1978లో 27 ఎకరాల ఎకరాల్లో 400 ప్లాట్లతో జీపీ లే అవుట్ ఏర్పాటు చేయగా.. అందులో ఓ వ్యక్తి 6.18 ఎకరాల భూమిని తమదే అంటూ అక్రమంగా ప్రహరీ నిర్మించాడు. అక్రమ ప్రహరీపై సుమారు 8 ఏళ్లుగా పోరాడిన లే అవుట్ సొసైటీ.. చివరకు ప్రజావాణిలో హైడ్రాకు ఫిర్యాదు చేసింది. సొసైటీ సభ్యుల ఫిర్యాదుపై క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. అక్రమంగా నిర్మించినట్లు గుర్తించారు.దీంతో ప్రహరీ గోడను తొలగించారు హైడ్రా సిబ్బంది. 8 ఏళ్లుగా ఉన్న సమస్యకు హైడ్రాతో పరిష్కారం లభించడంతో హైడ్రా చర్యల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు స్థానికులు.

# సెక్యూరిటీ లేకుండా చిక్కడపల్లికి రాగలవా?

### నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా రేవంత్!

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గట్టిగా బుద్ది చెప్పాలి

### బాకీ కార్డు విడుదల సందర్భంగా హరీష్ విమర్శలు

**హైదరాబాద్, అక్టోబర్ 24:** సీఎం రేవంత్ రెడ్డికి దమ్మొంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఊడగొడుతారని అంటే ఘాటుగా హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. కొంతమంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా జూబ్లీహిల్స్‌లో ఓడించాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేసారు. కాంగ్రెస్‌కు సురుకు పుట్టాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె. తనతప్పు తాను తెలుసుకునేందుకు మనం కాంగ్రెస్‌ను ఓడించాలె అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. విద్యా శాఖ మంత్రిగా, మున్సిపల్ మంత్రిగా, హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. వెంటనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మేం హామి ఇస్తున్నాం. అసెంబ్లీ వేదికగా మీకోసం పోరాటం చేస్తం. మొన్న అడిగితే ఒక్కటే నాడు అసెంబ్లీ పెట్టి పారిపోయిండు. అసెంబ్లీ పెట్టడానికి కూడా భయమే. జెన్కో, జీపీవో, పోలీసు, డిప్యూటీ సర్వేయర్, ఇతర గ్రూప్స్ నోటిఫికేషన్ల కోసం బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది. అన్ని జిల్లా కేంద్రంలో బాకీ కార్డులు పెట్టి యువతను ఏకం చేస్తం. ప్రత్యక్ష పోరాటం బిఆర్ఎస్ చేస్తుంది. మీకు అండగా ఉంటది అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.





# ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా అదనపు కలెక్టర్లు

### తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబర్ 24:** తెలంగాణ ప్రభుత్వంమరో కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని జిల్లాల్లో అదనపు కలెక్టర్లని ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా నియమిస్తూ రేవంత్‌రెడ్డి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. జాయింట్ కలెక్టర్ పదవి రద్దు చేసి.. కొత్త బాధ్యతలని అదనపు కలెక్టర్లకు అప్పగించింది. ఈ క్రమంలో అడవి భూసర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరిధిలోకి రానున్నాయి. 1967 ఫారెస్ట్ యాక్ట్ కింద ఉత్తర్వులు జారీ చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పర్యవేక్షణలో అమలు చేయనుంది. అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించింది.

# చిన్న కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు

**హైదరాబాద్, అక్టోబర్ 24:** చిన్న కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా 3,610 మంది చిన్న కాంట్రాక్టర్లకు రూ.94.77 కోట్ల బిల్లులు చెల్లించింది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి ఈ సందర్భంగా చిన్న కాంట్రాక్టర్లంతా ధన్యవాదాలు తెలిపారు. మిగిలిన పెండింగ్ బిల్లులు కూడా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. బిల్లుల చెల్లింపుతో ఉపశమనం కలిగిందని కాంట్రాక్టర్లు తెలిపారు.

# ఆస్ట్రేలియాలో శ్రీధర్ బాబు పర్యటన



**హైదరాబాద్,అక్టోబర్24 :** ఆస్ట్రేలియాలో తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా విక్టోరియా పార్లమెంట్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ లీ తార్లామిస్, పార్లమెంటరీ సెక్రటరీ షీనా వాట్ ఘన స్వాగతం పలికారు. శాసన పక్రియలు, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంటబిలిటీపై సుదీర్ఘంగా చర్చించారు. పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలంటే పౌరుల భాగస్వామ్యం కీలకమని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు. టెక్నాలజీ ఆధారిత, పౌర కేంద్రిత పాలన వైపు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ ? విక్టోరియా ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్ పెంచేందుకు చొరవ చూపుతామని మంత్రి తెలిపారు. అలాగే తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్‌ను విక్టోరియా ప్రతినిధులకు మంత్రి వివరించారు.ఇక... రాష్ట్రంపై విక్టోరియా నేతలు ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ రోల్ మోడల్ రాష్ట్రం అంటూ కొనియాడారు. ద్వైపాక్షిక సహకారం పెంపొందించేందుకు కృషి చేస్తామని విక్టోరియా ప్రతినిధులు హామీ ఇచ్చారు.

# సాహితీ ఇన్‌ఫ్రా ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ

**హైదరాబాద్, అక్టోబర్ 24:** హైదరాబాద్‌లోని సాహితీ ఇన్‌ఫ్రా ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ జప్తు చేసింది. రూ.12.65 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన చేసింది. ఫ్రీలాంచ్ ఆఫర్ పేరుతో సాహితీ ఇన్‌ఫ్రా మోసం చేసినట్లు గుర్తించిన అధికారులు.. కంపెనీ డైరెక్టర్ పూర్ణచందర్‌రావుతో పాటు కుటుంబ సభ్యులపై మనీ లాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ సంస్థ ఫ్రీ లాంచ్ ఆఫర్ పేరుతో బాధితుల నుంచి రూ.842 కోట్లు వసూలు చేసినట్టు అధికారుల దర్యాప్తులో తేలింది. రెరా, హెచ్ఎండీఏ నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టినట్టు వెల్లడయింది. రూ.216.91 కోట్లు నగదు లెక్కల్లో చూపలేదని అధికారులు తెలిపారు. కస్టమర్ల నుంచి వసూలు చేసిన డబ్బుతో.. కంపెనీ డైరెక్టర్లు స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు ఈడీ గుర్తించింది. ఇప్పటివరకు ఈడీ161.50 కోట్ల ఆస్తులు సీజ్ చేసింది. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుందని.. లక్ష్మీనారాయణ, పూర్ణచంద్రరావు జైలులో ఉన్నారని అధికారులు వివరించారు.

# ఔటర్ రింగ్ రోడ్డుపై అగ్నిప్రమాదం

### కారులో మంటలు చెలరేగి దగ్ధం



**హైదరాబాద్, అక్టోబర్ 24:** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై అగ్నిప్రమాదం జరిగింది. రన్నింగ్‌లో ఉన్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు గుర్తించిన కారులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అప్రమత్తమై కిందకు దిగడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై అగ్నిప్రమాదం జరిగింది. సిద్దిపేట నుంచి హైదరాబాద్ కు కొందరు వ్యక్తులు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. హైదరాబాద్ ఓఆర్ఆర్ కి రాగానే ఒక్కసారిగి మంటలు చెలరేగాయి. గమనించిన అందులో ప్రయాణిస్తున్న వ్యక్తులు వెంటనే కారు దిగడంతో పెద్ద ప్రమాదం తప్పింది. చూస్తూండగనే కారు మంటల్లో పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని మంటలార్పారు.

## సంపాదకీయం



# బంగారం ధరలను నిర్ణయించేదెవరు?

బంగారం ధరలను ఎవరు నిర్ణయిస్తారు.. ఇది అతి పెద్ద ప్రశ్న. సామాన్యుల నుంచి అసామాన్యుల వరకు ఉన్న భేతాళ ప్రశ్న. పెట్టుబడులు పెడుతూ పోతుంటే..అమ్మకాలు పెరిగితే ధరలు తగ్గాలి. కానీ తగ్గడం లేదు. ఇటీవల ఒక్కరోజులో 9వేలు తగ్గిందని తెగ ప్రచారం చేశారు. కానీ ఎంత పెరిగితే 9 వేలు తగ్గిందో చెబితే బాగుండేది. నిజానికి ఇప్పటికే సామాన్యులు వన్ గ్రామ్ గోల్డ్‌పై మోజు పెంచుకున్నారు. గిల్టు నగలకు ప్రాధన్యం పెరిగింది. బంగారంతో పోలిస్తే దీనిని గుర్తించలేం. ప్రపంచ వ్యాప్తంగా బంగారం నిల్వలు, పెరుగుదలపై అన్నీ భేతాళ కథలే వినిపిస్తున్నాయి. నిజానికి బంగారం మీద మోజు తగ్గించుకుంటే జీవితాలు బగుపడతాయి. తులం బంగారం మెడలో వేసుకుని వెళ్లినా పుటుక్కున చంపేసి లాక్కెళ్లుతున్నారు. ఇటీవల వరుసగా జరి గిన ఘటనలు చూస్తుంటే బంగారం ధరలు పెరగడంతో దొంగలు ప్రాణాలు తీయడానికి కూడా వెనకాడడం లేదు. బంగారం, వెండి ఏది ఉన్నా ప్రాణాలమీదకు రావడం ఖాయం. బంగారం, వెండి ధరలు ఇలా అనూహ్యంగా పెరుగుతూపోతుంటే సామాన్యులు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టక తప్పడం లేదు. బంగారానికి వన్ గ్రామ్ గోల్డ్ ఆర్నమమెంట్లు వచ్చినట్లే ..వెండిలో జర్మన్ సిల్వర్ అందుబాటులోకి వచ్చింది. ఇది కూడా ఎవరు గుర్తించలేరు. అచ్చు వెండిలాగే ఉంటుంది. ఇప్పుడు పెళ్లిళ్లు పేరంటాల్లో జర్మన్ సిల్వర్ తళుక్కుమంటోంది. ఫోటోగ్రఫీ కోసం వన్ గ్రామ్ గోల్డ్ నగలు మెరిసి పోతున్నాయి. ప్రజలు తమవల్ల కానప్పుడు వ్యామోహం తగ్గించుకుంటా రనడానికి ఈ రెండు లోహాల వాడకాన్ని గుర్తించవచ్చు. అయితే భారతదేశంలో బంగారం ధరలు గతంలో ఎప్పుడూ లేనంతగా మరొకసారి చరిత్ర సృష్టిస్తున్నాయి. ఆగస్టు నుండి బంగారం ధరలు ప్రతి వారం మూడు నుండి నాలుగుసార్లు కొత్త రికార్డులు సృష్టిస్తూ, ఆకాశాన్నంటుతున్నాయి. వరుసగా ధరల పెరుగు దలతో బంగారం ధరలు ఆల్‌టైమ్ హైని తాకాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న జియోపాలిటికల్ ఉద్రిక్తతలు, అమెరికా–చైనా వాణిజ్య యుద్ధం ప్రభావం, అలాగే అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ పెట్టుబడి దారుల నమ్మకంపై దెబ్బతీస్తున్నా యి. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరల కదలికలపై అం దరి చూపు పడింది. భారతదేశంలో బంగారం ధరల నిరంతర పెరుగుదల అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గోల్డ్ రేట్ల పెరుగుదలతో సమాంతరంగా కొనసాగుతోంది. పెట్టుబడిదారులు భద్రతా ద్రవ్యంగా బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. దీపావళి వారంలో రికార్డు స్థాయిలను తాకిన తర్వాత, అక్టోబర్ 24న భారతదేశంలో బంగారం, వెండి ధరలు కొంత తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో లాభాల బుకింగ్,డాలర్ బలపడటం వల్ల ధరల్లో స్వల్ప సవరణ కనిపించింది. బంగారం మరియు వెండి ధరలు పరిశీలిస్తే తాజాగా 24 క్యారెట్ బంగారం గ్రాముకు 12,507, 22 క్యారెట్ బంగారం గ్రాముకు 11,464, 18 క్యారెట్ బంగారం గ్రాముకు 9,380 గా ఉంది. వెండి కిలో ధర 1.59 లక్షలుగా నమోదైంది. దీపావళి ర్యాలీ తర్వాత ఇది మార్కెట్ సాధారణ సవరణగా పరిగణించబడుతోంది. మొత్తంగా బంగారం ధరల పెరుగుదల ఇప్పుడు కొందరికి ఆనందంగానూ ఉంది. తరతరాలుగా ఇంట్లో మూలుగుతున్న బంగారం ఉన్న వాళ్లకు ఇదో ఆస్తిగా నిలుస్తోంది. తులం బంగారంపై బ్యాంకులు కూడా 70 నుంచి 80 వేల వరకు రుణాలను ఇస్తున్నాయి. సామాన్యులకు దూరమవుతున్న బంగారం సంపన్నులకు చేరువవుతోందని చెప్పలేం. ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో పసిడి ధరలు రికార్డుల్ని తిరగ రాస్తోంది. దేశీయ మార్కెట్లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు,పండగ, పెళ్లిళ్ల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తొంది. బుధవారం నాడు హైదరాబాద్లో రూ.1.30 లక్షలు దాటింది. మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3వేలు ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం మీద పెట్టే పెట్టుబడులకు మంచి భద్రత ఉందన్న మాట ఎవరూ కాదనలేరు. అలాగని బంగారం పెరుగుతుందో పెరగదో, ఒక వేళ తగ్గుతుందా, ఎలాంటి పరిస్థితుల్లో తగ్గుతుంది, ఎప్పుడు జాగ్రత్త పడాలి, ఎలా జాగ్రత్త పడాలన్న అంశాలపై పూర్తి అంచనా, విశ్లేషణలు అవసరం. ఎందుకంటే ఒక్కోసారి మనం కొన్న ధరలు అలాగే ఉంటాయని అనుకోవడానికి లేదు. ఏ క్షణమైనా ధమాల్ మని అనవచ్చు. అప్పుడే బంగారం లాంటి నిర్ణయాలు తీసుకోవచ్చు. వీటిపై ఎవరూ ఏమీ చెప్పలేకపోతున్నారు. బంగారం ధర పెరుగుతుందనో, తగ్గుతుందనో ఊహించడమంటే అదొక లాటరీగానే భావించాలి. మార్కెట్ విశ్లేషకుల అంచనా కూడా ఇదే. కొందరైతే సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని విశ్లేషణలు గమనిస్తే కిలో బంగారం ఖరీదు బాగా తగ్గుతుందంటున్నారు. కనుక అంతవరకు ఆగితేమంచిదని విశ్లేషిస్తున్నారు. ఒకవేళ తగ్గితే ఆడవారికి ఊరటే. మరో పక్కన ఆకాశం పైకెగురుతున్న ధర నేలచూపులు చూసే అవకాశమే ఉందని, అంతర్జాతీయ స్థాయిలో మార్పులు వస్తే తగ్గడం ఖాయమంటున్నారు. ప్రధానంగా దుబాయ్ వంటి అరబ్ దేశాలలో, భారతదేశంలో మహిళలు బంగారాన్ని ఆభరణాలుగా చేయించుకుని ధరించేందుకు మోజు పడతారు. అలా బంగారాన్ని దాచుకున్న వాళ్ళకి ఇప్పుడు అనూహ్యంగా ధనం వచ్చి చేరినట్లే. ఎందుకంటే కాస్త బంగారం ఉన్నా ప్రత్యామ్నాయ పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయి. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్ చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలోనే గోల్డ్ వెండి కి గిరాకీ విపరీతంగా ఉంటోందని విశ్లేషణలు వస్తున్నాయి. భౌతిక రాజకీయ ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల కారణంతో ఈ ఏడాది ఇంతవరకు బంగారం ధర 67 శాతం పెరి గింది. మార్కెట్ అని శ్చితులు ఇలాగే ఉంటే బంగారం మోజు తగ్గించుకోవడమే శ్రేయస్కరం. ఒకప్పుడు షేర్ మార్కెట్ మీద ఇలాంటి అంచనాలతో జనం పెట్టుబడిపెట్టేవారు. అలా పెట్టుబడి పెట్టి మోసపోయిన వారూ ఉన్నారు. కాబట్టి ఈ పెరుగుదలతో ఆనందపడరాదు. మోసపోరాదు.

# అది మహాగర్‌బంధన్ కాదు.. లఠ్‌బంధన్

- జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా చర్చిస్తారు
- ఆర్జేడీ అకృత్యాలపై యువకులకు అవగాహన కల్పించాలి
- ఆర్జేడీ గత పాలనపై ప్రధాని నరేంద్ర మోదీఘాటు వ్యాఖ్యలు



**పాట్నా, అక్టోబర్ 24:** బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్'పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు తమ దురాగతాలను దాచిపెట్టేందుకు ఎంత ప్రయత్నించినా.. ప్రజలు క్షమించరన్నారు. ప్రతిపక్షాలది 'మహాగఠ్‌బంధన్' కాదని.. 'లఠ్‌బంధన్ అంటే నేరస్థుల కూటమి అని విమర్శించారు. ఆ పార్టీల నేతలంతా బెయిల్‌పై బయట తిరుగుతున్నవారేనని పేర్కొన్నారు. 'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్: యువ సంవాద్' ఆడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. బిహార్‌లో ఆర్జేడీ పాలనలో సాగిన అకృత్యాలపై నేటి తరం యువకులకు అవగాహన కల్పించేలా భాజపా శ్రేణులు చొరవ తీసుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దేశంలో ఎన్డీయే సర్కారు నేతృత్వంలో అభివృద్ధి మహాయజ్ఞం జరుగుతోందన్నారు. బిహార్ సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఉండటం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అందుకే.. స్థానిక యువత సైతం 'వేగంగా దూసుకెళ్తోంది బిహార్.. మరోసారి ఎన్డీయే సర్కార్' అని నినదిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారు. స్థానికంగా మావోయిస్టులను నిర్మూలించే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో టెక్నాలజీ, స్టార్టప్ హబ్‌లను సృష్టించాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికలు రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయి. యువత కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# ఎన్డీఏ అంటే వికాసం

## ఇండియా కూటమి వినాశనం

## బీహార్ ఎన్నికల ప్రచారంలో జెపి నడ్డా విసుర్లు



**పాట్నా,అక్టోబర్ 24 :** బిహార్ ఎన్నికలను ఎన్డీయే 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్న పోరుగా భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. భాగస్వామ్య పక్షాలను అంతం చేసే పరాన్నజీవి పార్టీగా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ.. రంగ్‌దారీ (దోపిడీ), జంగల్‌రాజ్ (ఆటవిక పాలన), దాదాగిరీ (దౌర్జన్యం)లకు ప్రతీక అని విమర్శించారు. బిహార్‌లోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. తాను పట్నాలోనే పుట్టానని, బిహార్‌లోనే 20 ఏళ్లు గడిపానని.. ఆర్జేడీ చీకటి యుగం గురించి తనకు తెలుసని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, వలసలను అడ్డుకుంటామని తేజస్వీ యాదవ్ ఇచ్చిన హామీలు.. 'భూమికి ఉద్యోగం కుంభకోణం'లో ఆర్జేడీ ప్రమేయాన్ని గుర్తుచేస్తున్నాయన్నారు. మాజీ గ్యాంగ్‌స్టర్ షహబుద్దీన్ తనయుడు ఒసామాకు రఘునాథ్‌పుర్ నుంచి టికెట్ ఇవ్వడంపై మండిపడ్డారు. బిహార్ విషయంలో ఆ పార్టీకి ఎంత శ్రద్ధ ఉందో ఇది తేటతెల్లం చేస్తోందన్నారు. తేజస్వీ యాదవ్ ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని భాజపా ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. 2.6 కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని తేజస్వీ చెబుతున్నారు. దీనికి రూ.12 లక్షల కోట్లు అవసరం అవుతాయి. రాష్ట్ర మొత్తం బ్జడెట్ దాదాపు రూ.3 లక్షల కోట్లు. మరి ఎక్కడి నుంచి ఉద్యోగాలు కల్పిస్తారని ఓ మీడియా సమావేశంలో ప్రశ్నించారు. ఓటర్లకు ఆర్జేడీ తప్పుడు వాగ్దానాలు ఇస్తోందని, ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు విశ్వసించరని చెప్పారు.

# భారత సంతతి వ్యక్తిపై మూన్‌లైటింగ్ ఆరోపణలు

## కేసు రుజువయితే 15 ఏళ్ల జైలు ఖరారు







**వాషింగ్టన్, అక్టోబర్ 24:** భారత సంతతికి చెందిన మెహుల్ గోస్వామి అనే వ్యక్తి అమెరికాలో అరెస్టయ్యాడు. మూన్‌లైటింగ్ చేయడమే అతడి అరెస్టుకు కారణం. ఒక వ్యక్తి సాధారణ ఉద్యోగ సమయం తర్వాత కూడా మరో ఉద్యోగం చేయడాన్ని మూన్‌లైటింగ్ అంటారు. న్యూయార్క్ వాసి అయిన గోస్వామి న్యూయార్క్ స్టేట్ ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసెస్‌లో పనిచేస్తున్నాడు. ఇది అతడి ప్రాథమిక ఉద్యోగం. ఈ సమయంలో అతడు మాల్టాలోని గ్లోబల్‌ఫౌండ్రీస్ సెమీకండక్టర్ కంపెనీలో కాంట్రాక్టర్‌గా కూడా విధులు నిర్వహిస్తున్నాడు. 2022 నుంచి అతడు ఇందులో కాంట్రాక్టర్‌గా ఉన్నాడు. ఇ మెయిల్‌ల ఆధారంగా గోస్వామి మూన్‌లైటింగ్‌కు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్ర నిధుల్లోంచి దాదాపు రూ.44 లక్షలు దొంగతనం కూడా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వర్తించాల్సిన సమయంలోనే.. ప్రైవేటు కంపెనీ కోసం పనిచేస్తుండటంతో అక్టోబరు 15న అధికారులు అతడిని అరెస్టు చేశారు. 'నిజాయతీగా సేవ చేసేందుకే ప్రభుత్వ ఉద్యోగులకు ఆ బాధ్యతలు అప్పగిస్తారు. గోస్వామి దాన్ని తీవ్రంగా ఉల్లంఘించాడు. రాష్ట్రం కోసం పనిచేస్తున్నా అని చెప్పుకుంటూ.. మరో కంపెనీ కోసం పూర్తి సమయం కేటాయించాడు. ఇది పన్ను చెల్లింపుదారుల డబ్బుతో సహా ప్రజా వనరులను దుర్వినియోగం చేయడమే' అని ఇన్‌స్పెక్టర్ జనరల్ లూసీ లాంగ్ పేర్కొన్నారు. ఇటీవల అధికారులు గోస్వామిని కోర్టులో హాజరుపరచగా.. అతడు బెయిల్ లేకుండానే విడుదలయ్యాడు. అయితే, కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతుంది. ఇందులో నేరం రుజువైతే అతడికి 15 ఏళ్లు జైలు శిక్ష పడుతుంది. ఇక, గోస్వామి అరెస్టు నేపథ్యంలో మూన్‌లైటింగ్ గురించి మరోసారి చర్చ జరుగుతుంది.

# ఆ పోలీసు 4 సార్లు రేప్ చేశాడు

## అరచేతిపై సూసైడ్ నోట్ రాసిన మహిళా డాక్టర్




సతారా: మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఓ మహిళా డాక్టర్ ఆత్మహత్య చేసుకున్నది. అయితే ఆమె తన అరచేతిలో సూసైడ్ నోట్ రాసుకున్నది. గడిచిన అయిదు నెలల్లో ఓ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ నాలుగు సార్లు అత్యాచారం చేసినట్లు ఆ నోట్‌లో రాసిందామె. ఫల్టన్ సబ్ జిల్లా ఆస్పత్రిలో ఆమె మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. మానసికంగా, భౌతికంగా ఎస్సై గోపాల్ బద్నే తనను వేధించినట్లు ఆమె తన చేతిపై రాసుకున్న నోట్‌లో పేర్కొన్నది. పోలీసులు అదేపనిగా వేధించడం వల్ల తాను ఆత్మహత్యకు పాల్పడినట్లు వెల్లడించింది. ఈ ఆత్మహత్య ఘటన పట్ల మహారాష్ట్రలో రాజకీయ దుమారం చెలరేగుతున్నది. ప్రస్తుతం నిందిత పోలీసు ఆఫీసర్‌ను సస్పెండ్ చేశారు. ఆత్మహత్య చేసుకోవడానికి ముందు కూడా ఆమె డీఎస్పీకి లేఖ రాసింది. జూన్ 19వ తేదీన ఫల్టన్‌లో ఉన్న డిప్యూటీ ఎస్పీకి ఆ లేఖను పంపింది. ఫల్టన్ గ్రామీణ పోలీసు శాఖలో పనిచేస్తున్న ముగ్గురు ఆఫీసర్లు కూడా తనను వేధించినట్లు ఆమె పేర్కొన్నది. దీనిపై లీగల్ చర్యలు తీసుకోవాలని ఆమె తన ఫిర్యాదులో కోరింది. బద్నెతో పాటు పాటిల్, లద్‌పుత్రే ఆఫీసర్లు పేర్లను కూడా ఆమె తన లేఖలో వెల్లడించింది. తన కేసును తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని ఆమె గతంలో తన లేఖలో తెలిపింది. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆదేశాల ప్రకారం ఆఫీసర్ బద్నేను సస్పెండ్ చేశారు. రక్షించాల్సిన పోలీసులే మహిళలను వేధిస్తే, అప్పుడు న్యాయం ఎలా దొరుకుతుందని విజయ్ నామ్‌దేవ్ ఆరోపించారు.



# ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది

## ఐక్యరాజ్య సమితి పసనితీరు అందుకు తగ్గట్లుగా లేదు

## భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 24:** ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళ్తుందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దాని నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించలేవని వ్యాఖ్యానించారు. ఈక్రమంలో యూఎన్‌లో అంతా సరిగా లేదన్నారు. ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది అత్యవసరమైనప్పటికీ.. యూఎన్‌లో మార్పులు జరిగేలా ఆ సంస్కరణలు ఉండాలన్నారు. ఐరాసకు భారత్ ఎప్పుడూ బలమైన మద్దతుదారుగానే ఉంటుందని.. అలాగే కొనసాగుతుందని తెలిపారు. కానీ.. యూఎన్ నిర్ణయాలు దాని సభ్యత్వాన్ని, ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించవని వ్యాఖ్యానించారు. ఐరాస 80వ వార్షికోత్సవం నేపథ్యంలో పోస్టల్ స్టాంపు విడుదల చేసిన సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడారు. వివాదాల యుగంలో శాంతి అనేది అవసరమని జై శంకర్ పేర్కొన్నారు. ఇటీవల మైనారిటీల రక్షణకు, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులు కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలంటూ ఐరాస మానవ హక్కుల కమిషన్ ప్రస్తుత ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. దీనికి భారత్ దీటుగా బదులిచ్చింది. ఆ దేశం జాత్యహంకారం, క్రమబద్ధమైన వివక్ష, విదేశీయులపై విద్వేషం వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రస్తావించింది. ముందు వాటిని పరిష్కరించుకోవడంపై దృష్టిపెట్టాలని సూచించింది. మరోవైపు.. పహల్గాంలో పౌరులపై జరిగిన ఉగ్రదాడిని ప్రపంచవ్యాప్తంగా ఖండించినప్పటికీ.. పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మార్చుకోలేదు. యూఎన్ సమావేశాల్లో పదేపదే కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించడంతో పాటు భారత్‌పై నిందలు మోపే ప్రయత్నాలు చేస్తుంది. అయితే, భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతుంది. ఈ పరిణామాల నేపథ్యంలో జై శంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు. ఇక, గురువారం యూఎన్‌లో జరిగిన సమావేశాల్లో పాక్ దౌత్యవేత్తలు ఉగ్రవాదులను స్వాతంత్ర్య సమరయోధులుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అయితే, భారత్ వీటిని తీవ్రంగా వ్యతిరేకించింది.

5 | శనివారం, 25 అక్టోబర్ 2025 | సమయం | www.epaper.samayamdaily.net



# గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా ఏపీ

## సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు

## బిజినెస్ కౌన్సిల్ భేటీలో మంత్రి లోకేశ్ వివరణ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా మార్చి, సాంకేతిక ఆవిష్కరణలు, సుస్థిరమైన సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే తమ సంకల్పమని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో చివరి రోజు మంత్రి నారా లోకేశ్ బిజీబిజీగా గడిపారు. ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో మెల్ బోర్న్‌లో నిర్వహించిన సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉందని తెలిపారు. భారతదేశంలో పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధప్రదేశ్‌ను పరిగణించాలని కోరారు. ఏపీలో అనుభవం కలిగిన దార్శనిక నాయకత్వం ఉందన్నారు. రాష్ట్రంలో తాము చేపట్టిన పనులు పూర్తిచేయాలనే దృఢసంకల్పంతో ఉన్నామని, ఆయా ప్రాజెక్ట్‌లకు సంబంధించిన అధికారులు, నాయకులతో నిరంతరం ప్రాజెక్ట్ పురోగతిపై రోజువారీ పద్ధతిలో చర్చిస్తామని వెల్లడించారు. తమది జాతీయ దృక్పథం కలిగి ఉన్న పార్టీ అని, దేశ అభివృద్ధికి తోడ్పడే విధంగా తాము ఎప్పుడూ జాతీయ విధానాలపై సానుకూల ప్రభావం చూపామని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. దేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కలిసి రాష్ట్ర, కేంద్ర స్థాయిలో చేయాల్సిన విధానపరమైన మార్పులు గుర్తించి, వాటిని అమలుచేసే పనిలో ఉన్నామన్నారు.

# అటవీ శాఖ సిబ్బంది భద్రతకు అధిక ప్రాధాన్యం



**అమరావతి :** కృష్ణా జిల్లాలోని కొండపావులూరులోని జాతీయ విప త్తుల నిర్వహణ సంస్థ ఆవరణలో అటవీ శాఖ అధికా రులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాపుకి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజ రయ్యారు. గ్రేట్ గ్రీన్‌వాల్ ప్రచార పోస్టర్లు అధికారులతో కలిసి ఆవిష్కరించారు పవన్ కల్యాణ్. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడారు. శేషాచలం అడవుల్లో ఎర్ర చందనం విత్తనాలు చల్లించేందుకు ప్రణాళిక చేస్తున్నా మని పేర్కొన్నారు. దేశ అవసరాలకు తగిన కలపని ఏపీ నుంచి అందిద్దామని సూచించారు. ఎకో టూరిజం ప్రోత్సాహంతో గిరిజన యువతకు ఉపాధి లభి స్తోందని చెప్పుకొచ్చారు. అటవీ శాఖను ఆదాయార్జన శాఖగా తయారు చేయాలని అధికారులకి దిశానిర్దేశర చేశారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఏపీకి వరం కావాలని పవన్ పేర్కొన్నారు.

### స్వర్ణముఖిలో నలుగురు యువకుల గల్లంతు

**ఒకరి మృతదేహం లభ్యం...ఘటనపై పవన్ ఆందోళన**

తిరుపతి రూరల్ మండల పరిధిలో విషాదం చోటు చేసుకుంది. ఆగ్రహారానికి చెందిన ఏడుగురు యువకులు శుక్రవారం తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం సమీపంలో స్వర్ణముఖి నదిలోకి ఈతకు వెళ్లారు. ప్రమాదవశాత్తూ ప్రకాశ్ (17), చిన్న (15), తేజు (19), బాలు (16) గల్లంతయ్యారు. స్థానికులు గమనించి విష్ణు, మణిరత్నం, కృష్ణను కాపాడారు. బాలు మృత దేహం లభ్యమైంది. మిగిలిన ముగ్గురి కోసం గజ ఈతగాళ్ల సాయంతో పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ ఘటనపై పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ దుర్ఘటన తనకు ఆవేదన కలిగించిందని తెలిపారు. నలుగురు యువకులు గల్లంతవగా, ఒకరి మృతదేహం లభ్యమైందని అధికారులు సమాచారం ఇచ్చారని చెప్పుకొచ్చారు. గల్లంతైన వారి జాడ కనిపెట్టేందుకు చేపట్టిన చర్యలు అధికారులు వివరించారని అన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వర్షాలు కురుస్తున్న సమయమిదని... నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తాయని... వాటిలో ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అధికారులు నీటి ప్రవాహాల దగ్గర హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు.

# బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**తిరుపతి:** జిల్లా పరిధిలోని చంద్రగిరి సబ్ డివిజన్ ఎం.ఆర్.పల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై అఘాయిత్యం జరిగిన ఘటనపై జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన ఎస్పీ.. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ.. మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టమని స్పష్టం చేశారు. బాలికలపై దారుణాలకు పాల్పడిన వారిపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేసి, అవసరమైతే వారిని మీడియా ముందు ఉంచుతామని ఎస్పీ తెలిపారు. అలాగే, సమాజంలోని మేధావులు, పెద్దలు, తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించాలని సూచించారు. వారు ఎవరితో మెలుగుతున్నారు.. ఎక్కడికి వెళుతున్నారనే విషయాలపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సంఘటనలు సమాజాన్ని కలచివేస్తాయని, ఇలాంటి నేర ప్రవృత్తి ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే ప్రక్రియలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని అన్నారు. బాధితులకు న్యాయం చేయడం, సమాజంలో స్త్రీ-శిశు రక్షణను నిర్ధారించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసులు ఇప్పటివరకు అనేక పోక్సో కేసుల్లో సస్పెక్ట్ షీట్లు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజల భద్రత, మహిళా, శిశు రక్షణకు జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పునరుద్ఘాటించారు.

# తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్ వన్ చేస్తా

## దుబాయ్ వేదికగా సీఎం చంద్రబాబు ధీమా

- దుబాయ్‌లో ఘనంగా తెలుగు డయాస్పోరా కార్యక్రమం
- భారీగా తరలివచ్చిన గల్ఫ్ దేశాల ప్రవాసాంధ్రులు
- తెలుగు జాతిని ప్రపంచంలోనే నెంబర్ 1గా నిలుపుతామన్న చంద్రబాబు
- గతంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్.. ఇప్పుడు విశాఖకు గూగుల్ అని వెల్లడి
- ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యం

**తెలుగుజాతికి తిరుగులేదని.. ప్రపంచంలో నెంబర్ వన్‌గా తయారవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. దుబాయ్ లీమెరిడియన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తెలుగు వాళ్లు ఐటీ నిపుణులుగా ఇప్పుడు ప్రపంచమంతా రాణిస్తున్నారని గుర్తు చేశారు.**



**అమరావతి :** యూఏఈ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, గల్ఫ్ దేశాల్లోని తెలుగు ప్రజలతో ఆత్మీయంగా సమావేశమయ్యారు. తన పర్యటనలో చివరి కార్యక్రమంగా దుబాయ్‌లోని లీ మెరిడియన్ హెూటల్‌లో ఏర్పాటు చేసిన 'తెలుగు డయాస్పోరా' సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఓమన్, బహ్రెయిన్, ఖతార్ వంటి గల్ఫ్ దేశాల నుంచి ప్రవాసాంధ్రులు, తెలుగు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సభకు మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఏపీ ఎన్నార్టీ చైర్మన్ వేమూరి రవి తదితరులు హాజరయ్యారు. అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. "ప్రపంచంలో తెలుగు జాతికి తిరుగే లేదు. ప్రపంచంలో తెలుగు జాతిని నెంబర్ వన్ గా నిలబెట్టడమే నా లక్ష్యం. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా తెలుగువారు ఉన్నత స్థాయిలో ఉండాలని నేను మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. 30 ఏళ్ల క్రితం తాను ఐటీకి పునాదులు వేయడం వల్లే నేడు తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా టెక్ నిపుణులుగా రాణిస్తున్నారని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ సీఈఓగా సత్య నాదెళ్ల వంటి వారు తెలుగువారి సత్తాను ప్రపంచానికి చాటుతున్నారని కొనియాడారు. 2024 ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం ప్రవాసాంధ్రులు ఎంతో తపించారని, వారి మద్దతు మరువలేనిదని కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తన వద్ద స్పష్టమైన ప్రణాళిక ఉందని చంద్రబాబు వివరించారు. "గతంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్‌ను తీసుకొచ్చాను. ఇప్పుడు అదే స్ఫూర్తితో విశాఖపట్నానికి గూగుల్ తీసుకువస్తున్నాం. సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ సంస్థ విశాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోంది" అని ప్రకటించారు. దేశంలోనే 'క్వాంటం వ్యాలీ' ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గర్వంగా చెప్పారు. "ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నాం. ఐటీ, కమ్యూనికేషన్ల రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకుంటున్నాం" అని తెలిపారు. పాలనలో సాంకేతికతను జోడిస్తూ వాట్సప్ ద్వారా 730కి పైగా పౌర సేవలను అందిస్తున్నామని, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని చంద్రబాబు వివరించారు. అబుదాబీ, దుబాయ్ నగరాలు ఆయిల్ ఎకానమీ నుంచి పర్యాటకం, నాలెడ్జి ఎకానమీ వైపు ఎలా పయనిస్తున్నాయో స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. లక్షన్నర హెూటల్ రూములతో దుబాయ్ ఆతిథ్య రంగంలో అద్భుతాలు సృష్టిస్తోందని, అదే తరహా అభివృద్ధిని ఏపీలో సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల హామీలు ఏమయ్యాయో!?

- ఆకర్షణీయమైన హామీలు ఇచ్చి నెరవేర్చని ప్రజాపాలన ప్రభుత్వం
- పైగా నిందలు, దాడులు, అవహేళన చేస్తున్న ప్రజాపాలన సారథి
- కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్న జర్నలిస్టులు




**హైదరాబాద్, సమయం ప్రత్యేక ప్రతినిధి:** తెలంగాణలో అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చినట్లుగానే, జర్నలిస్టులకు కూడా ఆకర్షణీయమైన హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని మరచిపోయింది. జర్నలిస్టుల సంక్షేమం పేరిట ఇచ్చిన మాటలు, అధికారంలోకి వచ్చిన తర్వాత మరుగున పడిపోయాయి.

### జర్నలిస్టులకు కాంగ్రెస్ పార్టీ హామీలు

1. ఇళ్ల స్థలాల కేటాయింపు
2. రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్

ఎన్నికల ముందు ఇచ్చిన ఈ హామీలు జర్నలిస్టుల్లో కొత్త ఆశలు రేపాయి. కానీ రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా, ఒక్క హామీ కూడా అమలు కాలేదు. హామీలను నెరవేర్చకపోక జర్నలిస్టుల పట్ల అవమానకర వ్యాఖ్యలు, అవహేళనలతో వ్యవహరిస్తున్నారని వృత్తిపరుల ఆగ్రహం వ్యక్తమవుతోంది.

### అక్రిడిటేషన్‌పై జాప్యం-జర్నలిస్టుల నిరాశ

ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అక్రిడిటేషన్ విధానంలో చిత్తశుద్ధి కనబడలేదు. మీడియా అకాడమీ చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పడిన కమిటీ నివేదికను ప్రభుత్వం ఏడాది నుంచి అధ్యయనం చేయకపోవడం నిరాశ కలిగిస్తోంది. గత ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా డెస్క్ జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేయడం ద్వారా కొంత భరోసా కల్పించగా, ఇప్పుడు ఆ విధానం ఉంటుందో లేదో అని డెస్క్ జర్నలిస్టు లు ఆందోళనా చెందుతున్నారు. అక్రిడిటేషన్ కార్డు పొడిగింపుకు మూడు నెలలకొకసారి చేయాల్సి రావడంతో జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేరే సంస్థల్లో చేరిన వారికి కొత్త కార్డు జారీ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. జిల్లా స్థాయి కమిటీ చైర్మన్‌లుగా కలెక్టర్లు అయినప్పటికీ, వారికి కూడా అధికారాలు ఇవ్వకపోవడం వల్ల చిన్నచిన్న సమస్యలు పెరుగుతున్నాయి.

### ప్రతిపాదనలపై చర్యలు లేవు

మీడియా అకాడమీ చైర్మెన్ ప్రభుత్వానికి కొత్త మార్గదర్శకులు తో అందించిన నివేదికలు స్తబ్ధుగా మిగిలిపోయాయి. చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇద్దరూ 'తీసుకుంటున్న చర్యలు' పేరుతో జర్నలిస్టులను మభ్యపెడుతున్నారని వృత్తి వర్గాలు ఆరోపిస్తున్నాయి.

### కేసీఆర్‌ను గుర్తుకు తెచ్చుకుంటున్న జర్నలిస్టులు

కొత్తగా ఏర్పడిన తెలంగాణలో సిఎం కేసీఆర్ ప్రజలు సంక్షేమంతో పాటు జర్నలిస్ట్ సంక్షేమంపై అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. వృత్తి జర్నలిస్ట్ అకాల మరణం చెందిన వారి కుటంబం రోడ్డు పడకుండా చేశారు. బాధిత కుటుంబాలకు లక్ష రూపాయాల ఆర్థిక సహాయం, పెన్షన్, వారి పిల్లలకు స్కాలర్ షిప్ ఒక్కొక్కరికి 1000 రూ. చొప్పున (10వ తరగతి చదువు వరకు మాత్రమే) ఒక్కొక్క కుటుంబానికి 3వేల రూపాయల నుండి రూ.5 వేల వరకు ఆర్థిక సహాయం అందించే వెసులుబాటు ఉండేది. కొన్నాళ్ల పాటు సేవలు అందించిన సంస్థలు కూడా జర్నలిస్టులను ఆదుకోలేక పోయింది. ఈ విషయంలో కేసిఆర్ తీస్తున్న నిర్ణయం దేశంలో మరెక్కడ లేదు. అంతేకాకుండా కరోనా సోకినా జర్నలిస్టులకు మొదటి దశ కరోనా సందర్భంగా ఒక్కొక్క జర్నలిస్టు20 వేల చొప్పున రెండో దశ కరోనా సందర్భంగా 10వేల చొప్పున మొత్తం 7కోట్ల నుండి 10 కోట్ల వరకు ఆర్థిక సహాయం అందించి దేశంలోనే ఆదర్శంగా నిలిచించింది.

### కనీసం ట్రైనింగ్ కూడా లేదు..

ఈ ప్రభుత్వంలో మీడియా అకాడమీ ద్వారా ట్రైనింగ్ చేపట్టలేదు. గతంలో కేసిఆర్ 100 కోట్లు మీడియా అకాడమీకి మంజూరు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, 35కోట్లు తర్వాత 7కోట్లు మొత్తం 42 కోట్లు మీడియా అకాడమీ బ్యాంక్‌లో ఫిక్స్ డిపాజిట్ చేసి, వచ్చిన వడ్డీతోనే జర్నలిస్టులకు ఆపదలో ఉన్నప్పుడు జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకుంది. అనారోగ్య పాలైన సందర్భంలో జర్నలిస్టులకు 50వేలు మంజూరు చేసేది. 100 కోట్ల రూపాయలు ప్రభుత్వం మీడియా అకాడమీకి ప్రభుత్వం. మంజూరు చేస్తే వచ్చే వడ్డీ సొమ్ము తో జర్నలిస్ట్ లకు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసే వెసులుబాటు ఉంటుంది. ఒకే సారి కాకుండా కనీసం త్రైమాసికంలో 15 కోట్లు ప్రభుత్వం కేటాయించాలి.

### ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే..

పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ సర్కారు జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియను సులభతరం చేసింది. ఆర్ఎన్ఐ ఉన్న పత్రికలకు కూడా కార్డులు జారీ చేసే జీఓ తీసుకొచ్చింది. ఫలితంగా ప్రతి సంవత్సరం 25 నుంచి 40వేల అక్రిడిటేషన్ కార్డులు జారీ అయ్యే అవకాశం ఉంది. జగన్ ప్రభుత్వం ఎన్నో నిబంధనలతో జిఓ ఇచ్చినారు, కానీ చంద్రబాబు అక్రిడేషన్ కార్డు జారీకి సరైనా నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు హయాంలో మండల స్థాయిలో పని చేసిన జర్నలిస్ట్‌లకు అక్రిడేషన్ మంజూరు నిర్ణయిం తీసుకున్నారు. అందుకు జర్నలిస్ట్ సంఘ నాయకులు అమర్, శ్రీనివాస్‌రెడ్డి విశేష కృషి చేశారు. తర్వాత తెలంగాణాలో డెస్క్ జర్నలిస్టులకు అల్లం నారాయణతో పాటు ఇతర జర్నలిస్ట్ నాయకులు కృషి కూడా ఎంతో ఉందని చెప్పవచు. ఒక్కొక్క ముఖ్యమంత్రి జర్నలిస్టులు ప్రయోజం కోసం కృషి చేశారని సందేహం వలదు. యువకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినాడు మనకు ఎక్కువ ప్రయోజనం పొందుతారని తెలంగాణా జర్నలిస్టులు భావించారు. కాని, ప్రయోజనం లేకుండా పోయింది. తెలంగాణలో మాత్రం కొత్త జీఓ జారీకి కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేకపోవడం, జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్య వైఖరిని స్పష్టంగా చూపిస్తోంది. జర్నలిస్టుల హామీలను నెరవేర్చడంలో విఫలమైన ప్రజాపాలన ప్రభుత్వం, ఈ వృత్తి పట్ల గౌరవం తగ్గించే చర్యలకే పరిమితమైందని మీడియా వర్గాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ప్రజా పాలన పేరుతో ప్రజలే కాకుండా, ప్రజలకు న్యాయబద్ధంగా సమాచారాన్ని అందించే జర్నలిస్టులను కూడా నిర్లక్ష్యం చేయడం తగదు...

**అక్రిడేషన్ తగ్గింపు యోచనలో ప్రజా ప్రభుత్వం**

తదుపరి సంచికలో..

# నైపుణ్యాల ద్వారానే అభివృద్ధి

**- మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో మోటివేషనల్ సెషన్**





**మేడ్చల్, (సమయం న్యూస్) అక్టోబర్ 23 :** మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో మోటివేషనల్, లైఫ్ స్కిల్స్ శిక్షణా కార్యక్రమం గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, రియల్‌వర్సిటీ వ్యవస్థాపకుడు ఉరుకుందు శెట్టి ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బందికి కమ్యూనికేషన్, టీమ్‌వర్క్, లీడర్‌షిప్, ఎమ్పతీ, టైమ్ మేనేజ్‌మెంట్ వంటి నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించారు. "పోలీస్ ఉద్యోగం కేవలం విధి నిర్వాహణ కాదు, అది సేవ, సమాజ భద్రత, ప్రజల నమ్మకానికి ప్రతీక అని అన్నారు. ఒక పోలీస్ అధికారి నైపుణ్యాలతో ఎదిగితే, సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్‌పి పి. మాధుకర్ స్వామి, డీఎస్పీ వెంకట విజయ్ కుమార్, సీఐ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పోలీస్ ట్రైనీలు ఈ సెషన్ తమలో కొత్త ఉత్సాహం, ఆత్మవిశ్వాసం కలిగించిందని వారు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన నీకీలూ గుండాకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**వరంగల్ అక్టోబర్ 24. (సమయం న్యూస్) :** పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన అలుగునూరి మంకమ్మ గారు మరియు పట్టాపురం జీడయ్య ఇటీవల మరణించగా నేడు వారి నివాసానికి చేరుకొని వారి చిత్రపటాలకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర లిమాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు . ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గారితో జిల్లా నాయకులు బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు , గ్రామ కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు ఉన్నారు.

# స్వయంకృషి వృద్ధుల ఆశ్రమంలో మహిళలకు చీరలు పంపిణీ

**● శ్రీ మాత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు ముద్దసాని మల్లికా.**




**వరంగల్ అక్టోబర్ 24. (సమయం న్యూస్) :** వరంగల్ మహానగరం శ్రీమాతా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షురాలు ముద్దసాని మల్లికా. నేడు స్వయంకృషి వయోవృద్ధుల ఆశ్రమంలో వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు దానికి ఆశ్రమంలోని వృద్ధులు వారి ఆనందాలను వ్యక్తం చేశారు మా కుటుంబంలోని వారు కూడా పట్టించుకోని ఈ రోజుల్లో మీరు మా కోసం ఇలాంటి తెచ్చి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు అనంతరం సంస్థ అధ్యక్షురాలు ముద్దసాని మల్లికా మాట్లాడుతూ మేము చేసే ఇలాంటి కార్యక్రమాలు పదిమందికి మార్గదర్శకం కావాలని మనసారా కోరుకుంటున్నాం ఇలాంటి అనాథలని ఆదుకొని చేయూతనివ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు అలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో అన్నదానాలు కానీ వస్త్రధానాలుగాని వైద్య శిబిరాలు గాని ఇలాంటివి ఏర్పాటు చేసి పేద ప్రజలకు సేవలు అందించాలని మన సంస్థ నుంచి పేరుపేరునా విన్నవించుకుంటున్నాం సర్వేజనా సుఖినోభవంతు

# దరఖాస్తుదారుల ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలి

**● జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్ అక్టోబర్24( సమయం న్యూస్) :** శుక్రవారం ఆయన ఆదిలాబాద్ పట్టణ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ రికార్డులను పరిశీలించి, దరఖాస్తుల స్వీకరణ నుండి ధృవీకరణ పత్రాల జారీ వరకు జరుగుతున్న విధానాన్ని సమీక్షించారు. ప్రజలు సమయానుసారంగా సేవలు పొందేలా తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే కుల, ఆదాయ, నివాస తదితర ధృవీకరణ పత్రాల దరఖాస్తులను ఆలస్యం చేయకుండా ప్రాధాన్యతతో పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేసి, నిజనిర్ధారణ అనంతరం ధృవపత్రాలను తక్షణమే జారీ చేయాలని ఆదేశించారు. అలాగే భూభారతి దరఖాస్తుల నిర్వహణలో ఖచ్చితత్వం పాటించాల్సిందిగా, ఇన్‌వర్డ్, అవుట్‌వర్డ్ రిజిస్టర్లను ప్రతిరోజూ సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. కార్యాలయంలో సమయపాలన పాటిస్తూ, పారదర్శకతతో పనిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

**● పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**




**కరీం నగర్ అక్టోబర్24( సమయం న్యూస్) :** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కళాశాల, పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో హాజరై కలెక్టరేట్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో రంగోలి, వాల్ పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని, ఇందులో భాగంగా జిల్లాలో వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున ఈ అవగాహన కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారని తెలిపారు. వివిధ రకాల ఒత్తిళ్ల కారణంగా అనేకమంది డ్రగ్స్ కు బానిసలవుతున్నారని అన్నారు. మత్తు పదార్థం మానసికంగా, శారీరకంగా తీవ్ర నష్టం చేస్తుందని తెలిపారు. సమస్యను పరిష్కరిం చుకునేందుకు, ఒత్తిళ్లను అధిగమించేందుకు అనేక మార్గాలు ఉన్నాయని అన్నారు. స్నేహితులతో మాట్లాడ డం, పుస్తకాలు చదవడం సామాజిక సేవ వంటి వాటితో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. మత్తు పదార్థాల నివారణకు జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం విధులు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజా రక్షణ కోసం పోలీసు వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. డ్రగ్ సంబంధిత సమాచారం నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం స్వచ్ఛంద సంస్థలు, అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కరీంనగర్ జిల్లాలో ఉన్నతాధికారులు మత్తు పదార్థాల అనర్థాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం యువత, విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతుందని, వారి భవిష్యత్తును అంధాకారంలోకి నెట్టుతుందని అన్నారు. విద్యార్థులు, యువత ఒత్తిడిని అధిగమించేందుకు స్నేహితులు, తల్లిదండ్రులతో మాట్లాడటం, పుస్తకాలు చదవడం క్రీడలు, ఆటలు ఆడడం వంటివి అలవర్చుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల నివారణకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు మత్తు పదార్థాల నివారణ పై చేసిన నృత్య రూపకం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీమ్ రావ్, డి ఐ ఓ బి గంగాధర్, సిడిపిఓ సబిత, ఎన్ఎంబీఏ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి పాల్గొన్నారు.

# నాణ్యమైన పత్తికే మద్దతు ధర

**● జిల్లా కలెక్టర్ రాజార్షి షా**



**ఆదిలాబాద్ అక్టోబర్24( సమయం న్యూస్).:** రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రైతులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా రైతులకు క్వింటాకు రూ. 8,110 కనీస మద్దతు ధరను నిర్ధారించిందని, కాగా ప్రైవేట్ మార్కెట్ ధర సుమారు రూ. 6,500గా ఉన్నదని తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కలెక్టర్ వివరించారు. రైతులు "కపాస్ కిసాన్ యాప్" ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మార్కెట్ యార్డుల్లో తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు, తూకం యంత్రాలు, కంట్రోల్ రూమ్ వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీ నుండి పూర్తి స్థాయిలో పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఇప్పటికే రైతు సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి సూచనలను సేకరించినట్లు తెలిపారు. రైతుల మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసి, ముందస్తుగా స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించినట్లు వివరించారు. జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం 4,31,042 ఎకరాలు కాగా ఉత్పత్తి 33,46,926 మెట్రిక్ టన్నులుగా ఉందని వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో 33 జిన్నింగ్ మిల్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడిందని, రైతులు ఏవైనా సందేహాలు, సమస్యల కోసం దానిని సంప్రదించవచ్చని సూచించారు. అలాగే త్వరలోనే సోయా, మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవి, ఏడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, సీసీఐ బ్రాంచ్ మేనేజర్ పునీత్ రాటి, సెంటర్ ఇన్‌చార్జ్ ఎ. శరత్, చంద్రశేఖర్ రెడ్డి, ఏవో శక్తి పాత్రో, ఏఎం మార్కెటింగ్ (సీసీఐ) పూజ, దినేష్ బిస్త్ అధికారులు పాల్గొన్నారు.

# కర్నూలు బస్సు ప్రమాద బాధితులకు అవసరమైన సహాయక చర్యలు

**● జోగులాంబ జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్.**



**కర్నూలు అక్టోబర్24( సమయం న్యూస్,).:** కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనలో మృతిచెందిన, క్షతగాత్రుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టినట్లు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి ప్రమాద ఘటన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. హైదరాబాదు నుంచి బెంగళూరు బయలుదేరిన కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మొత్తం 41 మంది ప్రయాణికులతో పాటు డ్రైవర్, క్లీనర్ ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ ఘటనలో 20 మంది ప్రయాణికులు మృతి చెందినట్లు ప్రాథమికంగా తెలిసిందన్నారు. వైద్య సిబ్బంది బస్సులోని మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. క్షతగాత్రులు కర్నూలు ప్రభుత్వాసుపత్రి తో పాటు పలు ప్రైవేట్ ఆస్పత్రిలోనూ చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నివేదికను బట్టి మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరుగుతుందన్నారు. బస్సులో తెలంగాణ నుంచి 13 మంది, ఆంధ్రప్రదేశ్ నుంచి 12 మంది, ఇతర రాష్ట్రాల నుంచి మిగతావారు ప్రయాణిస్తున్నట్లు ప్రాథమిక సమాచారం మేరకు తెలిసిందన్నారు. కర్నూలు జిల్లా యంత్రాంగానికి జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్, అధికార యంత్రాంగం పూర్తి సహాయ, సహకారాలు అందించడమే కాక బాధిత కుటుంబ సభ్యులకు అవసరమైన సమాచారం అందించేందుకు గద్వాలలోని కలెక్టరేట్, పోలీసు కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచామన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్: 9502271122. జోగులాంబ గద్వాల జిల్లా హెల్ప్ డెస్క్ నంబర్స్: 9100901599, 9100901598. జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయ కంట్రోల్ రూమ్ నెంబర్: 8712661828.

కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కంట్రోల్ రూమ్ నెంబర్: 9100901604.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించేందుకు ఆసక్తి గల సంస్థల దరఖాస్తు నవంబర్ 6 తుది గడువులోగా సమర్పించాలి.

- జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి

**పెద్దపల్లి, అక్టోబర్-24( సమయం న్యూస్).:** నవంబర్ 6 లోపు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించేందుకు ఆసక్తి గల సంస్థల దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ (ముస్లిం, బౌద్ధ, పార్సి, సిక్కు మరియు జైన) యువతీ యువకులకు స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడానికి ప్రభుత్వ, ప్రసిద్ధ ప్రైవేట్ సంస్థల నుండి ప్రతిపాదనలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రొఫెషనల్, ఐ.టి. రంగాలలో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుబంధమైన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ద్వారా ఉచిత శిక్షణ అందించబడుతుందని, ఇందు కొరకు ఆయా సంస్థల నుండి ప్రతిపాదనలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రతిపాదనల ద్వారా విద్యావంతులైన నిరుద్యోగ మైనారిటీ యువతకు ప్రస్తుత ఉద్యోగ మార్కెట్ లో అధిక డిమాండ్ ఉన్న రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎంపికైన సంస్థలు శిక్షణ ఇవ్వడమే కాకుండా, శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల శిక్షణా సంస్థలు తమ ప్రతిపాదనలను జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి, పెద్దపల్లి కార్యాలయానికి సంస్థ యొక్క రిజిస్ట్రేషన్ / ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ వివరాలు, చిరునామా, సంప్రదింపు నంబర్,నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అనుబంధ సర్టిఫికేట్ (తప్పనిసరి), గత మూడు ఆర్థిక సంవత్సరాల ఆదాయపు పన్ను రిటర్నులు, ఆడిట్ నివేదికలు, అందించిన నైపుణ్య శిక్షణల ప్రదర్శన, కోర్సు పూర్తి చేసిన సర్టిఫికెట్లు / సంబంధిత ప్రభుత్వ (రాష్ట్ర / కేంద్ర) సంస్థల ద్వారా జారీచేయబడిన వర్క్ ఆర్డర్లు,

తృతీయ పక్ష అంచనా నివేదిక సంస్థ అందించిన శిక్షణల విజయ గాథలు ఫోటోలు, గత సంవత్సరంలో ఉపాధి కల్పించిన రికార్డులు లేదా బ్యాంకు స్టేట్‌మెంట్లు (తప్పనిసరి), జిల్లాలో ఉన్న శిక్షణా కేంద్రాల వివరాలు మరియు అక్కడ పని చేస్తున్న సిబ్బంది అర్హతల జాబితా తో కలిసి సమర్పించాలని స్పష్టం చేశారు

శిక్షణా సంస్థలు తమ ప్రతిపాదనలు అవసరమైన పత్రాలను పెద్దపల్లి జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం (రూమ్ నెం. 232, మొదటి అంతస్తు, కాంప్లెక్స్, పెద్దపల్లి జిల్లా) లో నవంబర్ 6,2025 లోపు సమర్పించాలని జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# వైద్యులు సమయపాలన పాటించాలి

- ప్రజలకు మెరుగైన వైద్యం అందాలి
- పీహెచ్సీలలో మందులన్నీ అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ అక్టోబర్24( సమయం న్యూస్).:** వైద్యులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యులకు సూచించారు.శుక్రవారం హవేలీ ఘనపూర్ మండలంలోని సర్దన గ్రామంలో ఉన్న పీహెచ్సీ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ హాజరు పుస్తకాలను, మందులను పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వైద్యులందరూ తప్పకుండా సమయపాలన పాటించాలన్నారు. పేదలందరికీ ఉచిత నాణ్యమైన వైద్యం అందాలన్నారు. అందుబాటులో అన్ని రకాల మందులు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జీ+1 తరహా లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- హర్షం వ్యక్తం చేస్తున్న చిన్న ప్లాట్ ఉన్న లబ్ధిదారులు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగాం అక్టోబర్24( సమయం న్యూస్).:** ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగం గా స్థలం ఉన్న వారికి ప్రభుత్వం నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంచి సడలింపు ని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది.పట్టణ ప్రాంతాల్లో...చిన్న ప్లాట్లలో ఇందిరమ్మ ఇళ్లను జీం1 పద్ధతిలోనూ నిర్మాణం చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారుగ్రౌండ్‌ఫ్లోర్‌లో 400 చ.అ నిర్మాణం చేపట్టలేని ప్లాట్లలో జీ ప్లస్ వన్ పద్ధతిలో కట్టుకునేందుకు సర్కారు సడలింపు ఇచ్చిందని...కనీస కార్పెట్ ఏరియా 323 చదరపు అడుగులు ఉండాలని పేర్కొందని... కిచెన్, బాత్‌రూం, టాయిలెట్ కచ్చితంగా ఉండాలని జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారుగ్రౌండ్‌ఫ్లోర్‌లో రూఫ్ నిర్మించాక రూ.లక్ష, మొదటి అంతస్తు రూఫ్ లెవెల్ వరకు కాలమ్స్ నిర్మించాక మరో రూ.లక్ష, గోడలు నిర్మించిన అనంతరం రూ.2 లక్షలు, నిర్మాణం పూర్తయ్యాక రూ.లక్ష నగదును విడుదల చేస్తారన్నారుఇప్పటివరకు 5793 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా...అందులో4950 గ్రౌండింగ్ అయ్యాయని...2322 బెస్మెంట్, 833 రూఫ్ లెవల్, 920 స్లాబ్ లెవల్,25 గృహాలు పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి అయ్యయన్నారుజనగాం పట్టణం కి సంబందించి318 ఇల్లు మంజూరు కాగా, 259 గ్రౌండింగ్ అయ్యాయని... ఇద్దరు లబ్ధిదారులు అలాగే స్టేషన్ ఘనపూర్ లో ముగ్గురు లబ్ధిదారులు జీ ం1 నిర్మాణమ్ కి దరఖాస్తు చేసుకున్నారన్నారు ఇప్పటివరకు. .77 కోట్ల 28 లక్షలు లబ్ధిదారులకు చెల్లించామన్నారు

# మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పెను మార్పులు తీసుకువస్తుంది

- రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య , క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.









**వికారాబాద్( మం)అక్టోబర్,24(సమయం న్యూస్):** శుక్రవారం కోట్ పల్లి ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల ప్రారంభోత్సవ కార్యక్రమానికి తాండూరు శాసనసభ్యులు బి.మనోహర్ రెడ్డి తో కలిసి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా కోట్ పల్లి చెరువులో మూడు రకాలతో కూడిన 10 లక్షల పై చీలుకు చేప పిల్లలను వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులతో కలిసి వదిలారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... ముదిరాజు కుటుంబాలు కులవృత్తిని ఆధారంగా చెరువుల్లో చేపలను పట్టుకొని తమ కుటుంబాలను పోషించుకుంటారన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని సదుద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా పెద్ద ఎత్తున రిజర్వాయర్లు, ప్రాజెక్టులు,చెరువులలో చేప పిల్లలను వదలడం జరుగుతుందని ఆయన అన్నారు.గత ప్రభుత్వాలు మత్స్యకారులను సరిగ్గా పట్టించుకోలేదని చెరువుల్లో ఎన్ని చేపలను వదిలారో కూడా లెక్కలు లేవని ఆయన అన్నారు.జిల్లాలో ఒక కోటి 29 లక్షల చేప పిల్లలను వదిలేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం జరిగిందని దీనికి కోటి 7 లక్షల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని ఆయన అన్నారు.రాష్ట్రంలోని 5 లక్షల మత్స్య కారుల కుటుంబాలకు జీవనోపాధి కలిగే విధంగా 123 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. మత్స్యకారులు ఏదైనా ప్రమాదాలకు గురి అయినట్లయితే కోటి 40 లక్షల ఉచిత బీమాకు గాను ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.మత్స్యకారుల సంఘాల్లో సభ్యత్వ సమస్య ప్రధానంగా ఉందని ఇట్టి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు.తాండూరు నియోజకవర్గం లో శాసన సభ్యుల సహకారంతో నిర్మాణం చేపట్టడం సంతోషదా యకమని ఇందుకు ఎమ్మెల్యే కి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లా డుతూ... రాష్ట్రవ్యాప్తంగా 120 కోట్ల నిధులను వెచ్చించి ముదిరాజుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాల్లో లబ్ది పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యతను తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కోట్ పల్లి ప్రాజెక్టులో ఎన్నడూ లేని విధంగా పది లక్షలకు పైగా చేప పిల్ల లను వదలడంతో మత్స్యకారులకు ఆదయపరంగా లబ్ధి చేకూర్చే విధంగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మత్స శాఖ కార్పోషన్ చైర్మన్ మట్టి సాయి కుమార్, మురిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్,ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, స్పోర్ట్స్ చైర్మన్ శివా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, మత్స్య శాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస్, ఏడి వెంకన్న, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా పశుసంవర్ధక అధికారి సదానందం, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ ,ఎంపీడీవో డానియల్, ముదిరాజ్ సంఘం జిల్లా ఇంచార్జ్ శ్రీధర్ బాబు, వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య పాల్గొన్నారు

# శానిటైజేషన్ పైన ప్రత్యేక దృష్టి పెట్టండి,

- డిప్యూటీ కమిషనర్ కు శ్రవణ్ లిఖితపూర్వక విన్నపం



**మల్కాజి గిరి అక్టోబర్24( సమయం న్యూస్):** ఈ రోజు మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్, డిప్యూటీ కమీషనర్ సుల్తానా గారిని కలిసి శానిటైజషన్ పై దృష్టి పెట్టాలని, కొందరు SFA లను మార్చాలని లిఖిత పూర్వక ఫిర్యాదు అందచేయడం జరిగింది.ముఖ్యంగా ఓల్డ్ నేరెడ్‌మేట్, చాణక్య పూరి, ఆర్ కే నగర్ లలో ఆశించిన మేరకు పని జరగట్లేదని అన్నారు.

అదే విధంగా టాక్స్ రెవిన్యూ సెక్షన్ వారు ఇస్తానుసారంగా మధ్య తరగతి వారికీ ఆస్తి పన్ను పెంచుతున్నారని దానిని సవరించాలని అన్నారు.కొన్ని సంస్థలు అడ్వర్టీసేమెంట్స్ బోర్డులు ఇస్తానుసారంగా పెడుతున్నారని, వారు నుంచి GHMC కీ రావాల్సిన డబ్బు రాబట్టి అభివృద్ధి పనులకు కేటాయించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో శంకర్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ పై దృష్టి సారించండి.

- జిల్లా పంచాయతీ అధికారి



**పెద్ద పల్లి అక్టోబర్24( సమయం న్యూస్).:** ఈరోజు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో జిల్లా పంచాయతీ అధికారి గారి అధ్యక్షతన, బిల్ కలెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు మరియు మండల పంచాయతీ అధికారులుతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది.సమావేశంలో టాక్స్ కలెక్షన్, సానిటేషన్, విజిబుల్ క్లీన్లినెస్, పబ్లిక్ ఇన్స్టిట్యూషన్స్ క్లీనింగ్, సేగ్రిగేషణ్ షెడ్ నిర్వహణ, ఫాగింగ్, సిటిజెన్ సర్వీసెస్, ట్రేడ్ లైసెన్సుల క్లియరెన్స్, డ్రింకింగ్ వాటర్ ఇష్యూస్, క్లోరినేషన్, రికార్డుల నవీకరణ, వినియో గం మరియు వంటి అంశాలపై చర్చించబడింది.జిల్లా పంచాయతీ అధికారి గారు మాట్లా డుతూ, అధికారులు గ్రామస్థాయిలో శుభ్రత,వంద శాతం పన్నుల వసూళ్లు మరియు ప్రజా సేవల అందజేతలో ప్రత్యేక దృష్టి పెట్టాలని, అలాగే పై ఎజెండా అంశాల అమలులో ఏ నిర్లక్ష్యం జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని చెప్పటం జరిగింది. డివిజనల్ పంచాయతీ అధికారులు పెద్దపల్లి మరియు మంథని, ఈఈ హౌసింగ్ ఈఈ మిషన్ భగీరథ పాల్గొన్నారు.

# గంగాధర పి హెచ్ సి నీ తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి



**గంగాధర అక్టోబర్24( సమయం న్యూస్).:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ గారు పిఓ ఎమ్హెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా గారితో కలిసి గంగాధర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్,అవుట్ పేషెంట్ రిజిస్టరు లను ఇతర రికార్డులను వెరిఫై చేశారు.ఎన్ సి డి క్లినిక్ లో అసంక్రామిత వ్యాధుల బ్లూ మరియు రెడ్ రిజిస్టర్ లను అందులో నమోదైన అధిక రక్తపోటు మరియు షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాల నమోదును పరిశీలించి వారికి మందులు ఇస్తున్న తీరును పరిశీలించారు.అవుట్ పేషెంట్ల తో మాట్లాడుతూ వారు అధిక రక్తపోటు మరియు షుగర్ వ్యాధికి సంబంధించి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందులను వాడుకోవాలని మరియు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకుని అందరూ ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులను వాడుకోవాలని మందుల ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. ఫార్మసీ స్టోర్స్ లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను దాని రోజువారి టెంపరేచర్ రికార్డులను పరిశీలించారు. ఐఇసి బోర్డును పరిశీలిస్తూ దానిపై ప్రదర్శించిన అధిక రక్తపోటు షుగర్ వ్యాధి మందులకు సంబంధించిన వివరాల స్పెసిమెన్ లను పరిశీలించారు. అదేవిధంగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఆరోగ్య కార్యక్రమాలని ప్రసారం చేస్తున్న టీవీ ప్రోగ్రాం ని పరిశీలిస్తూ హాస్పిటల్ పనివేళలలో ఎల్లప్పుడూ టీవీ పని చేస్తూ ఉండాలన్నారు.ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో మహిళల రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ప్రసూతి గది పరిశుభ్రతలను పరిశీలించి అందులో ఉండాల్సిన అత్యవసర మందుల పరిశీలించి సిజేరియన్ కానుపు చేయించుకోవడం వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీల కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగేటట్లుగా గర్భవతులను మరియు వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. పీహెచ్సీ నార్మల్ డెలివరీ లను ఇంప్రూవ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ ఎమ్ హెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, గంగాధర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్వేత మరియు సంబంధిత వైద్య సిబ్బంది ఉన్నారు.

## క్యాన్సర్ వ్యాధి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వైద్యాధికారులను ఆదేశించారు.




**కోస్గి మున్సిపాలిటీ(మం)(సమయం న్యూస్):** శుక్రవారం నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రారంభించారు. ఉదయం 9 గంటల ప్రారంభం అయినా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి నిపుణులైన వైద్యులచే క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్య విద్య కౌన్సెలింగ్, మహిళలకు పీ ఏ పీ స్మెర్, క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, మామోగ్రఫీ,అల్ట్రాసౌండ్ మెడ,అల్ట్రాసౌండ్ ఉదరం పెల్విస్,సోనో మామోగ్రఫీ, డిజిటల్ ఎక్స్ రే ఛాతీ,నోటి పరీక్షలన్ని నిపుణులైన వైద్యుల క్లినికల్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం నిర్వహింస్తరన్నారు. క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది మన ఆరోగ్యాన్ని కాపాడుకునే ముందస్తు జాగ్రత్త అని ఆమె తెలిపారు. ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడానికి ఈ స్క్రీనింగ్ దోహదపడుతుందని, ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కాగా ఈ శిబిరంలో మొత్తం 326 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోగా వారిలో 220 మహిళలు,106 మంది పురుషులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్యూట్ డాక్టర్లు, సిబ్బంది, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ జయచంద్రమోహన్ డీఎం%ఉ%హెచ్వో, డాక్టర్ అనుదీప్, తహసీల్దార్ బక్క శ్రీనివాస్,ఎంపీడీవో శ్రీ ధర్ ఆయా సబసెంటర్ ల వైద్యులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పలు అంశాలపై డిజిపి కి ఖమ్మం బిజెపి నేతల ఫిర్యాదు



**ఖమ్మం, అక్టోబర్ 24: ( సమయం న్యూస్ ) :** పలు అంశాలపై శుక్రవారం పోలీస్ బాస్ డీ జి పీ ను హైదరాబాదులో ఖమ్మం బిజెపి నేతలు కలిసి ఫిర్యాదు చేశారు. జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు లతో కూడిన జిల్లా బృందం డీజీపీని కలిసి, నాలుగు కీలక అంశాలను స్పష్టంగా ప్రస్తావిస్తూ వినతిపత్రాన్ని సమర్పించింది. వినతిపత్రంలో ప్రధానంగా నాలుగు అంశాలను నేతలు ప్రస్తావించారు. మొదటగా, అక్టోబర్ 18న సత్తుపల్లిలో జరిగిన బీసీ బంద్ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కమల్ పాషా తదితరులు బీజేపీ సత్తుపల్లి మండల అధ్యక్షులు బానోతు విజయ్ లతోపాటు కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. శాంతియుతంగా సాగుతున్న బంద్ కార్యక్రమానికి భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాక, కమల్ పాషా ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నాడని, ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అడ్డుకునేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.రెండవ అంశంగా, పెనుబల్లి మండలం ఎరుగట్ల గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద లబ్ధిదారుల ఎంపికలో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ భూములు, బోర్లు ఉన్నవారికి ఇళ్లు కేటాయించడం, గుడిసెల్లో ఉన్న పేదలను నిర్లక్ష్యం చేయడం సామాజిక అన్యాయమని డీజీపీ దృష్టికి తీసుకువచ్చారు. మూడవదిగా, ఖమ్మం-ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో గోవుల అక్రమ రవాణా నిరంతరం కొనసాగుతోందని, దీనిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న గోరక్షకులు బెదిరింపులకు గురవుతున్నారని , గోవుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, గోరక్షకులకు పోలీసు రక్షణ కల్పించాలని డీజీపీకి విజ్ఞప్తి చేశారు. చివరి అంశంగా, ఖమ్మం జిల్లాలో గంజాయి అక్రమ రవాణా కొనసాగుతుందని, ఈ విషయంపై గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అక్రమ రవాణా అలాగే సాగుతుందని , ప్రధానంగా ఖమ్మం పట్టణంలో కళాశాలలు, పాఠశాలలను అడ్డాగా చేసుకుని జరుగుతున్న గంజాయి వ్యాపారం పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. డీజీపీ ని కలిసిన వారిలో నాయకులు దేవకి వాసుదేవరావు, ఈ వి. రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, నాయుడు రాఘవరావు లు కూడా ఉన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి జిల్లా అక్టోబర్ 24(సమయం) :** మత్స్యకారుల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ నల్లచెరువు కట్టపై గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ

వనపర్తి నియోజకవర్గం పరిధిలోని మత్స్యకారుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ఈ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం త్వరలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ మత్స్య సహకార సంఘ సభ్యులు, మత్స్యకారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చర్మం శరీరంకు అద్దం లాంటిది

● డాక్టర్ షేక్. నౌషిన్

● ( సమయం ఇంటర్వ్యూలో...)



**ఖమ్మం అక్టోబర్ 2 4 : ( సమయం న్యూస్ ):** చర్మం అనేది శరీరంకు అద్దం లాంటిదని , చర్మవ్యాధులు అనేవి వాటిపై పడ్డ మచ్చలువంటివని ... కేవలం అందం మాత్రమే కాకుండా ఆరోగ్యానికి ఆనందానికి కూడా చర్మవ్యాధుల పట్లఅప్రమతత , చికిత్స ఎంతో అవసరమనిడెర్మొటాలజిస్ట్ %ఉ% కాస్మొటాలజిస్ట్ వైద్య నిపుణులు షేక్. నౌషిన్ సమయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి యం డి. షఫీ యు జమ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో... పలు చర్మ వ్యాధుల గురించి , చర్మ సంరక్షణ గురించి వివరించారు. చర్మ వ్యాధులు అనేవి పలు రకాల కారణాలవల్ల వస్తుంటాయని ... ఈ చర్మవ్యాధులనురెండు రకాలుగావర్గీకరించవచ్చని , ఒకటి వ్యాపించేవి... వ్యాపించనివి గా ఉంటాయన్నారు. ఇందులో సోరియాసిస్ ,ఎగ్జిమా, పింపుల్స్, మంగు మచ్చలు ముఖ్యంగా బొల్లి అనే చర్మ వ్యాధులు వ్యాపించవని ఇది కేవలం ఒక వ్యక్తికే పరిమితమై ఉంటాయన్నారు. గజ్జి , తామర తో పాటు చీము వచ్చేవివ్యాప్తి చెందే చర్మవ్యాధులనిఅన్నారు. ఇన్ఫెక్షన్స్, వాతావరణం , జీవ-నశైలి , జన్యుపర , వంశపారంపర్య , హార్మోన్ల ఆసమతుల్యతకారణాలతోపాటు ఆటో ఇమ్యూన్ కూడా కార ణంగా నిలుస్తుంది అన్నారు. చర్మవ్యాధుల లక్షణాలు కనబడిన వెంటనే సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించి , చర్మవ్యాధులను అరికట్టవచ్చు అన్నారు. మన మారిన జీవన శైలి తో పాటు మనం తీసుకునే ఆహారం , తగినంత వ్యాయామం లేకపోవటం కూడాపీ సీ ఓ ఎస్ కు దారి తీస్తాయన్నారు.దారిస్తాయి. కాబట్టి మంచి ఆహారం , క్రమబద్ధ జీవనశైలి , రోజుకు రెండుసార్లు స్నానం ద్వారా చర్మవ్యాధులను నియంత్రించ వచ్చని సూచించారు. పులిపిర్లు , మెడ పై నలుపు , బట్టతలఇంతకుముందు ప్రస్తావించిన వాటికి తగిన చికిత్స ఆలస్యం చేయకుండా చేస్తే మంచిదన్నారు. హెయిర్ ట్రాన్స్ప్లాంటేషన్ నువైద్య నిపుణుల చేత మాత్రమే చేయించుకోవాలని హితవు పలికారు. ఇటీవల మన దేశంలోనిపుణులు కానీ వారిచేత ట్రాన్స్ ప్లాంటేషన్చేసుకున్నఇద్దరు మృతి చెందారని తెలిపారు. బ్యూటీ పార్లర్లు బ్యూటిషన్ వర్క్ మాత్రమే పరిమితమై పనిచేస్తే బావుంటుందని అలాకాకుండా బోటాక్, పిఆర్పి చేయడం తగదనిఅలాగే కెమికల్స్ తో కూడిన ఫీల్స్ వంటి వాటిని కూడా ఇవ్వకూడదన్నారు. ఈ విషయంలో వైద్య నిపుణులను సంప్రదించి , తగిన సలహాలు సూచనలతో చికిత్స చేయించుకోవాలన్నారు. చర్మవ్యాధుల నిర్మూలనకు చర్మ సౌందర్యానికి కూడాడెర్మటాలజీ , కాస్మోటాలజీ అయినటువంటి వైద్య నిపుణులను మాత్రమే సంప్రదించి .... తమ అందంతోపాటు తమ ఆరోగ్యాన్ని, తమ ఆనందాన్ని అదేవిధంగా తమ భవిష్యత్తును కూడా సంరక్షించుకోవాలని డాక్టర్ షేక్. నౌషిన్ ఇంటర్వ్యూముగించారు.

## పీ.ఎం.జే.జే.బీ వై, పీ.ఎం.ఎస్.బీ.వై భీమా చేయించుకోవాలి

-వనపర్తి లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్



**వనపర్తి జిల్లా అక్టోబర్ 24 (సమయం) :** ప్రజలు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన,సురక్ష భీమా యోజన చేసుకోవటం వల్ల తమ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించినవారవుతారని వనపర్తి లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ సూచించారు. జన సురక్ష 2025 కార్యక్రమం లో భాగంగ జూలై 1 నుండి అక్టోబర్ 31 వరకు లీడ్ బ్యాంకు కార్యాలయము బ్యాంకు బ్రాంచీల యొక్క సహకారముతో జిల్లాలో జన సురక్ష శిబిరాలు నిర్వహించారు. శుక్రవారం లీడ్ బ్యాంక్ కార్యాలయం, వనపర్తి జిల్లా యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రేవల్లి శాఖ ఆధ్వర్యంలో రేవల్లి మండలం లోని గౌరీదేవి పల్లి లో నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ మాట్లడుతూ 18 ఏండ్ల వయసు నిండిన ప్రతి ఒక్కరూ కేవలము రూ.456 (పీ.ఎం.జే.జే వై(రూ.436) పీ.ఎం.ఎస్.బీ వై-(రూ.20)లతో ఈ రెండు బీమా చేయడం ద్వారా,కుంటుంబానికి ఆర్థిక భద్రత,ఆర్థిక భరోసా కల్పించినవారమవుతామన్నారు. ప్రతి ఖాతాదారుడు కే.వై.సీ ని చేసుకొనిఖాతాలనుపునరుద్ధరించుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల బారిన పడిన బాధితులు టోల్ ఫ్రీ నంబర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలనీ. జన సురక్ష కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు రేవల్లి బ్రాంచ్ మేనేజర్ సిబ్బంది,పంచాయతి కార్యదర్శి,బిజినెస్ కరస్పాండెంట్లు, సీ.ఎఫ్.ఎల్,ఎఫ్.ఎల్.ఎల్ కౌన్సిలర్లు,ఏ.పీ.ఎం, బ్యాంకు లింకేజీ, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## నాకు భగీరథుడే ఆదర్శం

● ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెద్దమందడి అక్టోబర్ 24 (సమయం):** తనకు భగీరథుడే ఆదర్శంగా తీసుకుంటానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన భగీరథుడి విగ్రహాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టుదలలో భగీరథుడే ప్రతి ఒక్కరికిఆదర్శప్రాయంఅన్నారు. తాను ఎల్లవేళలా భగీరథ మహర్షినే ఆదర్శంగా తీసుకుంటానని సగరుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ అమలుపరిచి తెలంగాణను,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికే రోల్డ్ మాడల్ నిలిచారన్నారు. రిజర్వేషన్ల ప్రకారం సగరులకు అవకాశం ఉన్నచోట గుర్తింపుని ఇస్తామన్నారు. పెద్దమందడి మండల కేంద్రంలో 20 లక్షల రూపాయలతో సగరుల సామూహిక భవనాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఉప్పర శేఖర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హరికిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యం, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చీర్ల విష్ణు సాగర్, జిల్లా అద్యక్షులు, తిరుపతయ్య, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, ప్రభాకర్, రాధాకృష్ణ, లోకేష్, సుగురు మురళి, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నాణ్యతో త్వరితగతిన పూర్తి చేయాలి

-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి జిల్లా అక్టోబర్ 24 (సమయం) :** ఇందిరమ్మ ఇండ్లకు మంజూరి పత్రాలు అందుకున్న లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చందాపూర్,చిట్యాల గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లకు మంజూరి పత్రాలు అందుకుని ఇంకా ప్రారంభించని వారు త్వరగా ప్రారంభించి, నిర్మాణాలను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి దశల వారీగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. గ్రౌండింగ్ ప్రారంభించిన ఇళ్లు బెస్మెట్ లెవల్‌కు చేరితే మొదటి విడత బిల్లు చెల్లిస్తారని వివరించారు. సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పనులను నాణ్యవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులను అధికారులు పర్యవేక్షించాలన్నారు. పెండింగ్ లేకుండా లబ్ధిదారులకు నగదు పడే విధంగా చూసుకోవాలని, పెండింగ్ సమస్యలు ఏమైనా ఉంటే నివేదిక సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే లబ్ధిదారులకు ఇసుకకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

గణితం పై ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

చందాపూర్ గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల గణితం మార్కుల నివేదికతో పాటు ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ గురించి ఆరా తీశారు. గణితంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, గృహ నిర్మాణ శాఖ డి.ఈ విఠోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీవో రవీంధర్, ఇతర శాఖల అధికారులు, తదితరులుఉన్నారు.

25-10-25 Samayam_Layout 1 10/25/2025 4:08 AM Page 4



# తెలంగాణ ప్రభుత్వం గోరక్షణ చట్టంను అమలు చేయాలి

**- బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు డి.నారాయణ**



**వనపర్తి జిల్లా అక్టోబర్ 24 (సమయం) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోరక్షణ చట్టం ను వెంటనే అమలు చేయాలనీ వనపర్తి బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు డి.నారాయణ డిమాండ్ చేశారు.హైదరాబాద్ లో గోవులను తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్న వ్యక్తి రాజేష్ సింగ్ పై కాల్పు లుపాల్పడ్డ దుండగులను శిక్షించాలని కోరుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ,బజరంగ్ దళ్,హిందూవాహిని సంఘాల ఆధ్వర్యంలో గాంధీ చౌక్ నుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.రాజీవ్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు.ఈ సందర్బంగా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ హిందూ ధర్మం,గోవులను రక్షణ కోసం గోసంరక్షకులు,బజరంగ్ దళ్,హిందూ వాహిని,సంఘాలు తమ ప్రాణాలను అర్పించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.గోవులను అక్రమ రవాణా ను అడ్డుకున్న వ్యక్తి రాజేష్ సింగ్ పై కాల్పులు జరపడంను ఖండించారు.ఈ ఈ హేయమైన చర్యను హిందూ సంఘాలతో పాటు బిజెపి పార్టీ వ్యతిరేకిస్తూ నిరసన తెలుపుతున్నామన్నారు.కాంగ్రెస్,బీ.ఆర్.ఎస్ పార్టీలు ఓట్ల రాజకీయాల కోసం గోరక్షణ చట్టాన్ని అమలు చేయడం లేదని విమర్శించారు.పోలీసులు కాల్పులు జరిపిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గోరక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుప్రభాకర్ రెడ్డి, సబిరెడ్డి వెంకట్ రెడ్డి,మున్నూరు రవీందర్,సీతారాములు, రామన్న,బాశెట్టి శ్రీనివాసులు,జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్,పెద్దిరాజు,సుగురు రాములు,వనపర్తి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్,నాయకులు బీజేపీ నాయకులు కృష్ణ గౌడ్,సుమిత్రమ్మ , రాధ,లక్ష్మిమామిళ్ళపల్లి రాయన్న సాగర్,శివ,ప్రవీణ్ ,సూరి,హిందూ వాహిని ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లా విభాగ్ అధ్యక్షులు అభిలాష్,బజరంగ్ దళ్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# తీగల వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**● జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, అక్టోబర్ 24:( సమయం న్యూస్ ):** మున్నేరు నదిపై చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం నగరంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు, మున్నేరు భూనిర్వాసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ వెంచర్ పురోగతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రిటైనింగ్ వాల్ భూనిర్వాసితులకు ఇచ్చే ప్రత్యామ్నాయ భూమి లేఔట్ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.హానిపుణుల కమిటీ చేసిన డిజైన్ ల ప్రకారం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని,సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పని జరగాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజెన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే 125 ఎకరాల ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, వెంచర్ కు 100 మీటర్ల ప్రధాన రహదారి, 40 మీటర్ల చొప్పున అంతర్గత రహదారి, నగరంకు సులుభతరం చేసే విధంగా అదనంగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, ప్రత్యేకంగా కల్పించే వసతులతో ఒక ప్రత్యేక వెంచర్ తో భూమి విలువ పెరిగి చుట్టు ప్రక్కల విస్తృతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అందించే భూములలో లేఔట్ అభివృద్ధి అంతర్గత రోడ్లు, కనెక్టివిటీ అంశాలు ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఖమ్మం నగరంలో మున్నేరుపై నిర్మించే కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. తీగల వంతెన నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్%బీ ఎస్ఇ యాకుబ్, ఇఇ పవార్, ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి,ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, పాల్గొన్నారు.

# బయో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి

**● జిల్లా కలెక్టర్**



**భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 24 :(సమయం న్యూస్)**

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల మేనేజ్‌మెంట్‌పై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోగుల ఆరోగ్య భద్రత మరియు పర్యావరణ పరిరక్షణ కోసం ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల సక్రమ నిర్వహణ అత్యంత కీలకమని అన్నారు.ఆసుపత్రుల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను వర్గీకరించి, ప్రత్యేక కంటైనర్లలో నిల్వ చేయడం, వాటిని గుర్తించిన సర్టిఫైడ్ ఏజెన్సీల ద్వారా సమయానికి సేకరించి శాస్త్రీయంగా పారవేయడం అనివార్యమని కలెక్టర్ సూచించారు. ప్రతి ఆసుపత్రిలో బయో వ్యర్థాల నిర్వహణ బాధ్యత వహించే నోడల్ అధికారులు ఉండాలని, వారు ప్రతిరోజు రికార్డులను సక్రమంగా నమోదు చేసి, నియమిత సర్టిఫైడ్ ఏజెన్సీకి అందచేయాలని ఆదేశించారు.అసుపత్రుల పరిశుభ్రత, వ్యర్థాల నిల్వ ప్రదేశాలు, సేకరణ విధానం, రవాణా వాహనాల శానిటేషన్ వంటి అంశాలపై పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని అన్నారు. పర్యావరణ కాలుష్యం నియంత్రణ మండలి అధికారులు ఆసుపత్రు లను తరచూ పరిశీలించి, బయో వ్యర్థాల నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు .ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు కూడా ప్రభుత్వ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం బయో వ్యర్థాల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలి. సిబ్బందికి శిక్షణలు ఇవ్వడం, రక్షణ పరికరాలను ఉపయోగించడం, వ్యర్థాలను క్రమపద్ధతిలో నిర్వహించడం తప్పనిసరి అని కలెక్టర్ ఆదేశించారు.ఆర్ఎంపీలు లేదా ఇతర వ్యక్తులు బయో వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో లేదా మున్సిపాలిటీ వ్యర్థాలతో కలిపినట్లయితే, కఠిన చర్యలు తీసుకోవాలని, వారిపై పెనాల్టీ విధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షణను ప్రయోగాత్మకంగా జిల్లా లో ఒక ప్రాంతంలో అమలు చేయాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్లు ఆసుపత్రులు, ఆర్ఎంపీల అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించి, బయో వ్యర్థాల సురక్షిత నిర్వహణ, నియమావళి భద్రతా చర్యలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే, జిల్లావ్యాప్తంగా ఆసుపత్రులలో అవగాహన కల్పించేందుకు కరపత్రాలను ఉపయోగించాలని సూచించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన భద్రతా అధికారులకు ఆదేశించారు.సమావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారి విజయలక్ష్మి, డిసిహెచ్ ఓ రవిబాబు, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ డీ.ఈ. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సుజాత, మణుగూరు మున్సిపల్ కమిషనర్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొడంగల్ పట్టణంలోని జామే మస్జిద్లో మహెబూబ్ సుభాని దర్గా గందోత్సవం

**● పోస్టర్ను విడుదల చేసినట్లు మైనారిటీ నాయకులు ఎస్.ఎం.గౌసన్ తెలిపారు.**



**కొడంగల్ మున్సిపాలిటీ, అక్టోబర్,24(సమయం న్యూస్)**

వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణ కేంద్రంలో ఈనెల 31న దర్గా గంధోత్సవం సందర్భంగా జామే మస్జీద్ నుంచి పోలీస్ స్టేషన్ సమీపంలో గల మహెబూబ్ సుభాని దర్గా వరకు ర్యాలీ నిర్వహించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అదే విధంగా నవంబర్ 1న జామే మస్జీద్ లో అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మైనార్టీ నాయకులు, మత పెద్దలు అబ్దుల్ మన్నాన్ రహేబార్, అబ్దుల్ రషీద్, అబ్దుల్ కరీం, షేక్ ఆదిల్, సర్తాజ్ హుసేన్, సాబెర్ ఖాన్, అమీర్ హుసేన్, మొహమ్మద్ అజహర్, షేక్ శంశిర్, ఫెరోజ్ ఖాన్, మక్సూద్ బిన్ అలీ, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి, మొహమ్మద్ ఖాసీంపాల్గొన్నారు.

# తిరుమలాపురం గ్రామంలో విషాదం కరెంట్ షాక్ తో 8 గేదెలు మృతి



**గోపాల్పేట్ మండలం అక్టోబర్ 24 (సమయం) :** గోపాల్పేట్ మండల పరిధిలోని జయన్న తిరుమలాపురం గ్రామంలో కరెంట్ షాక్‌తో పూసల చెరువు దగ్గర ఎనిమిది గేదెలు మృతి చెందిన ఘటన శుక్రవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానికుల సమాచారం మేరకు సుమారు 25 గేదలు మేత మేసుకుంటూ చెరువులో ఈత కొడుతూ వస్తుండగా 17 గేదెలు ఒడ్డుకు చేరుకోగా మిగతా 8 గేదెలు కరెంట్ షాక్‌తో అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. చనిపోయిన వాటిల్లో ఆరు గేదెలు ముద్దుల కొల్ల మల్లయ్య, రెండు గేదెలు బుజ్జుల భాస్కర్ రెడ్డికి సంబంధించినవి. సుమారు ఒక్కొక్క గేదె లక్ష రూపాయలు ధర ఉంటుందని మొత్తం మీద ఎనిమిది లక్షలు నష్టం కలిగిందని రైతులు లబోదిబోమని విలపిస్తున్నారు. అదే విధంగా చనిపోయిన గేదెలకు చిన్న చిన్న గేదె పిల్లలు ఉన్నాయని యజమానులు చెప్తున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి తమకు సహాయం చేయాలని ప్రభుత్వాన్ని వారు వేడుకుంటున్నారు.

# రైతులు దళారుల నమ్మి మోసపోవద్దు

**● మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి**



**తొగుట అక్టోబర్ 24 సమయం న్యూస్ :** మండల కేంద్రమైన తొగుటలోని మార్కెట్ యార్డ్ లో కాన్గల్ సొసైటి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ప్రారంభించిన కొనుగోలు కేంద్రానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్నలకు మద్దతు ధర 2400 అందిస్తుందని, రైతులు దళారూలను నమ్మి మోసపోవదని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా చూడాలని, అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఏఓ మోహన్, కాన్గల్ సొసైటీ సీఈవో గంగారెడ్డి, వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, మాజీ సర్పంచ్ పాగాల కొండలు రెడ్డి, తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఊళ్లేంగాల సాయిముదిరాజ్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు చిక్కుడు బాలమల్లు,సంతోష్ నాయకులు కొంగరి నర్సింలు,మైపాల్ రెడ్డి, బూసనిరంజన్ రెడ్డి, ఎన్నం భూపాల్ రెడ్డి, మల్లారెడ్డి, బుర్ర నర్సింలు,బాలరాజు, భరత్, బర్రింకల స్వామి, చిక్కుడు స్వామి, బీరయ్య,పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ సీనియర్ కార్యకర్త అఖిల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**పెద్దమందడి మండలం అక్టోబర్ 24 (సమయం) :** మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సీనియర్ కార్యకర్త అఖిల్ కుటుంబసభ్యులను పరామర్శించారు.ఇటీవల పెద్దమందడి మండలం,అల్వాల్ గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త అఖిల్ అనారోగ్యంతో మృతిచెందాడు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గ్రామములోని అఖిల్ ఇంటికి వెళ్లి చిత్రపటానికి నివాళులు అర్పించారు.అఖిల్ కుటుంబసభ్యులను పరమార్శించి తన సంతాపం వ్యక్తం చేశారు.బీ.అర్.ఎస్ పార్టీ లోక్రమశిక్షణ కలిగిన కార్యకర్తను కోల్పోవడం దురదృష్టకరం అని అన్నారు.మాజీ మంత్రి వెంట బిఆర్ఎస్ వనపర్తి జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం పంపిణీ

**● ఘనంగా ఉత్తునూరి సంపత్ గుప్తా జన్మదిన వేడుకలు**




**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 24 :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ శుక్రవారం 5 వ సంవత్సరం 116 వ రోజుకు చేరుకుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం అని అన్నారు,మనం ఫౌండేషన్ మాజీ చైర్మన్ ఉత్తునూరి సంపత్ గుప్తా జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారంతో పాటు అరటిపండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగిందని, వ్యాపార రాజకీయ రంగంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఉత్తునూరి సంపత్ గుప్తా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ లయన్ నేతి శ్రీనివాస్,లయన్ దూబకుంట లక్ష్మణ్,కొమరవెల్లి ప్రవీణ్ ,ఆరీఫ్, దోమకొండ సతీష్,వెంకటేష్, నరేందర్ రెడ్డి,మసూద్,రాము,ప్రసాద్, పాల్గొన్నారు

# విద్యార్థులకు వ్యాస రచన పోటీలు..

- పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా
- విద్యార్థులకు అవగాహన కార్యక్రమం..కోస్గి ఎస్సై బాలరాజు



**కోస్గి మున్సిపాలిటీ(మం) అక్టోబర్, 24(సమయం న్యూస్):** పోలీస్ అమ–రవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నారాయణపేట జిల్లా కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు కోస్గి ఎస్సై బాలరాజు తెలిపారు. శుక్రవారం కోస్గి పట్టణంలోని బహర్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నారాయణ పేట్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై బాలరాజు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టే దిశగా అవగాహన అవసరమని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు మాదకద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండవచ్చుననే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో అత్యుత్తమ విజేతలను స్టేట్ కాంపిటీషన్ కు పంపించడం జరుగుతుందని ఎస్సై బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక ఎమ్మెల్యే.



**రాయపోల్,అక్టోబర్ 24:** మండలంలోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు హనుమాడ్ల రాజిరెడ్డి మేనకోడలు చైతన్య రెడ్డి,హరిభూషణ్ రెడ్డిల వివాహం ప్రజ్ఞాపూర్ లోని బింగి ఎల్లయ్య ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో మరో ముగ్గురి ప్రాణాలు కాపాడచ్చు


- సీపీ వరంగల్



**హన్మకొండ అక్టోబర్24( సమయం న్యూస్).:** రక్త దానం చేయడం ద్వారా మరో ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడగలమని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ సీపీ ప్రారంభించారు. ఈ శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యు–వత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వీరికి సీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రజలకు అభినందనలు, శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సిపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలక సభ్యుడు ఇవి శ్రీనివాస్ తో పాటు డాక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని


- జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.



**వికారాబాద్, అక్టోబర్,24 (సమయం న్యూస్) :** శుక్రవారం ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి మాట్లాడు తూ, దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టిన అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెపిపినారు. విధి నిర్వహణలో దేశం కోసం,రాష్ట్రం కోసం అమరులైన పోలీసుల స్ఫూర్తిని, వారి ధైర్య సాహసాలను ఎప్పటికీ మర్చిపోకూడదని తెలిపారు. ఈ వ్యాసరచన పోటీల నిర్వహణ ముఖ్య ఉద్దేశం, ప్రస్తుత పోలీస్ సిబ్బందిలో అమరవీరుల త్యాగనిరతి, దేశభక్తిని మరింతగా పెంపొందించడమే అని పేర్కొన్నారు. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. వారి సేవలకు గుర్తింపుగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి పోలీస్ సిబ్బంది నిబద్ధతతో, అంకితభావంతో పనిచేయాలని, అమర వీరులు చూపిన బాటలో నడవాలని ఆయన తెలిపినారు. ఇట్టి కార్యక్రమం లో డి.సి.ఆర్.బి. డీఎస్పీ జానయ్య, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# అన్వేషిక - ప్రయోగ దర్శిని జీవశాస్త్రా రచనలో భాగమైన శాంత్ కుమార్


- పుస్తక రచనలో రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న 32 మంది సబ్జెక్టులు నిపుణులు
- జిల్లా నుండి పాల్గొన్న జెడ్పిహెచ్ఎస్ దాదాపూర్ జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శాంత్ కుమార్












**దోమ (మం) అక్టోబర్ 24 (సమయం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో కృత్యాధార బోధనను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలకు పరికరాలను సరఫరా చేసింది. ప్రయోగ పరికరాల వినియోగం కృత్యాల నిర్వహణ విద్యార్థులకు సులభతరం చేయడానికి ప్రత్యేకంగా ఎస్.సి.ఈ.ఆర్.టి 6 నుంచి 10వ తరగతులకు అన్వేషిక – ప్రయోగ దర్శినిని రూపొందించింది. జీవ భౌతిక గణిత శాస్త్రాలకు సంబంధించిన ఈ ప్రయోగ దర్శనీయులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పాఠశాలకు సరఫరా చేయబడుతున్నాయి. విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా తయారు చేయబడిన ఈ పుస్తక రచనలు రాష్ట్రవ్యాప్తంగా 32 మంది సబ్జెక్టులు నిపుణులు పాల్గొన్నారు. అందులో వికారాబాద్ జిల్లాకు చెందిన జెడ్పిహెచ్ఎస్ దాదాపూర్ జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శాంత్ కుమార్ పాలుపంచుకున్నారు. ఈ పుస్తకాలు కృత్యాధార బోధనలను సులభతరం చేస్తూ విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా ఉంటాయని తను ఎనిమిదో తరగతి జీవశాస్త్రానికి సంబంధించిన పుస్తక రచనలో పాలుపంచుకున్నట్లు శాంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయ బృందం శాంత్ కుమార్ కు అభినందించారు.

# టీఆర్పీ ముఖ్యనాయకుల సమావేశం.ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీ ఆర్ పి రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజని కుమార్ యాదవ్

- మేమెంతో మాకు అంత నినాదంతోనే టిఆర్పి పార్టీ ఏర్పడింది..
- రాబోయే 100 రోజుల్లో బహుజనుల డంక తెలంగాణ అంతటా మోగబోతోంది..
- బహుజన రాజ్యం దిశగా టీఆర్పీ సంకల్పం..
- తెలంగాణలో బీసీలకు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అందే వరకు పోరాటం చేస్తాం..
- మా వర్గాల ప్రజలందరినీ ఐక్యం చేసి బహుజనుల రాజ్యాన్ని తెలంగాణలో నెలకొల్పుతాం..
- తీన్మార్ మల్లన్న నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం..
- కొద్ది మంది ఉన్నవాళ్లు ఇచ్చుడేంది ఎక్కువమంది ఉన్నవాళ్లు తీసుకునిందని మండిపడ్డ టీ ఆర్ పి
- రాష్ట్ర కార్యదర్శి పల్లబోయిన అశోకు ముదిరాజ్..
- ప్రతి గ్రామంలో టీఆర్పీ జెండా గద్దె నిర్మించి జెండా ఎగురవేసి బహుజన ఉద్యమాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్తాం..



**:వరంగల్ అక్టోబర్ 24. (సమయం న్యూస్):** తెలంగాణలో అగ్రవర్ణ పార్టీల కోటను బద్దలు కొట్టి బహుజన రాజ్యాన్ని స్థాపించేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) కట్టుబడి ఉందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజనీ కుమార్ యాదవ్ ప్రకటించారు. టీ ఆర్ పి రాష్ట్ర కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హనుమకొండ శారద ఫంక్షన్ హాల్లో శుక్రవారం టిఆర్పి జిల్లా, నియోజకవర్గ కన్వీనర్లు కో కన్వీనర్లు నియామకంపై ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీ ఆర్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజనీ కుమార్ యాదవ్ పాల్గొని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా టిఆర్పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజని కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఇన్నాళ్లు బీసీల పేరుతో ఓట్లు సేకరించి అగ్రవర్ణాల పక్షాన నిలిచిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల అసలు స్వరూపాన్ని ప్రజల ముందుకు తెస్తామని హెచ్చరించారు. తెలంగాణలో బీసీలకు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అందే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాజకీయ రంగం మాత్రమే కాదు, విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల వరకు రిజర్వేషన్ అమలుకు టీఆర్పీ కట్టుబడి ఉందని అన్నారు. మా వర్గాల ప్రజలందరినీ ఐక్యం చేసి బహుజనుల రాజ్యాన్ని తెలంగాణలో నెలకొల్పుతామన్నారు . తీన్మార్ మల్లన్న నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఉద్యమం మరింత బలంగా కొనసాగుతుంది. ప్రధాన రాజకీయ పార్టీలు తమ వైఖరిని మార్చుకోకపోతే వారికి తెలంగాణలో రాజకీయ సమాధి తప్పదని అన్నారు. రాబోయే 100 రోజుల్లో బహుజనుల డంక తెలంగాణ అంతటా మోగబోతోందని ఆయన తెలిపారు. జిల్లా స్థాయి నాయకుల నియామకంపై సూచనలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరిగింది. మేమెంతో %-% మాకు అంత అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని నాయకులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో టీఆర్పీ జెండా ఎగురవేసి బహుజన ఉద్యమాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్తామని తీర్మానించారు. సమావేశాన్ని విజయవంతం చేసిన నాయకులకు రజనీ కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి పల్లబోయిన అశోకు ముదిరాజ్ మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని, వరంగల్ హనుమకొండ మహబూబాబాద్ జనగాం భూపాలపల్లి ములుగు జిల్లాల నియోజకవర్గ కన్వీనర్లు, కో కన్వీనర్లను నియమించడం కోసం టిఆర్పి ముఖ్య నాయకులతో చర్చ జరిగిందన్నారు. నాయకులందరూ వారి అభిప్రాయాలను తెలపడం జరిగిందని వారి అభిప్రాయాలను రిజర్వ్ చేసుకున్నామని టిఆర్పి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో టిఆర్పి వ్యవస్థాపకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని మల్లన్న ఆదేశాల మేరకు నియామకాలు చేపడతామన్నారు. మేమెంతో మాకు అంత నినాదంతోనే టిఆర్పి పార్టీ ఏర్పడిందన్నారు. కొద్ది మంది ఉన్నవాళ్లు ఇచ్చుడేంది ఎక్కువమంది ఉన్నవాళ్లు తీసుకునిందని మండిపడ్డారు. తెలంగాణలో పిరికిడు ఉన్నవాళ్లు ఇచ్చుడేంది గంపడం నోళ్లు తీసుకునేది తప్పన్నారు . టిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆలోచన మేరకు పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు అనేక స్పందన గ్రామాలలో కనబడుతుందన్నారు. అతి త్వరలో గ్రామాలలో పల్లెల్లో పట్టణాలలో టిఆర్పి జెండా గద్దె నిర్మించి బహుజన రాజ్యాధికారి కోసం నాయకులమంతా ఏకమై ఒక సైనికుల్లాగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోనిముఖ్య నాయకులు, గౌతం రవి పటేల్, ఇనుకాల ప్రణయ్, సామల చంద్రశేఖర్, పిట్టల వెంకటేష్, జినుకు శ్రీనివాస్, సామల శ్రీలత, బత్తిని వెంకటేష్ గౌడ్, మాదం నరేష్ యాదవ్, గండి వెంకటేశ్వర్ల గౌడ్, పూజరి సత్యనారాయణ, బుగ్గిరాజు, సయ్యద్, ముతోజు రమేష్, పెండల సంపత్ పటేల్, గొర్రె సందీప్, ధర్మపురి రామారావు, ఆరెల్లి రాము గౌడ్, మాంచాల పద్మ, మహమ్మద్ ముస్తాద్, బండారి ఆగయ్య, భూక్య సంధ్య,వరిపల్లి అనిల్ కుమార్, కొమ్మినేని శరత్, దొడ్ల శంకర్, వరి పెల్లి ప్రభాకర్, ధోని పెల్లి రాజేష్, సింగారము రవీందర్, మంద దిలీప్, ఊదరి సతీష్, జిట్టబోయిన నరేష్ ముదిరాజ్, చిలకని మహేందర్, చిర్ర వీరస్వామి, టీఆర్పి మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లో లైసెన్స్ సర్వేలపరీక్షల నిర్వహణకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.



**వికారాబాద్, అక్టోబర్,24(సమయం న్యూస్):** అదనపు కలెక్టర్ శుక్రవారం తన చాంబర్ లో సంబంధిత అధికారులతో లైసెన్స్ సర్వేల పరీక్షల నిర్వహణ పై సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని,జిల్లా లో తేదీ: 26-10-2025నాడు ఆదివారము జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల (బాలుర ) వికారాబాద్ నందు లైసెన్సుడు సర్వేయర్ల అభ్యర్థులు 106 . మరియు ఇదివరకు పరీక్ష రాసి ఫెయిల్ అయిన వారు 35 మంది అభ్యర్థులకు పరీక్ష నిర్వహించబడుతుంద నీ, పరీక్షా సమయంఉదయం 10. .00గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు . మరియు మధ్యాహ్నం 2. 00 గంటల నుండి 5.00 వరకు రెండవ పరీక్ష ఉంటుందని. పరీక్షకు గంట ముందే రావాలని, ఎలాంటి పొరపాట్లు జరుగ కుండ పరీక్ష నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలని , అధికారులను ఆదేశించారు. ఈ సమావేశము లో,జెడ్ పి హెచ్ ఎస్ ఎచ్ఎం రాజు ,ఎస్సై గిరి,ఏడి సర్వే ల్యాండ్ రామ్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ



మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ సమావేశం శుక్రవారం గాంధీ పార్క్ లోని ప్రెస్ క్లబ్ లో జరిగింది. మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ 518/23 పాత కమిటీని కొనసాగించేందుకు మెజార్టీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేయడంతో రానున్న రెండు సంవత్సరాలు పాటు ఇదే కమిటీ కొనసాగుతుంది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్. బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా వై.విశాల్ యాదవ్, కోశాధికారిగా ఎం.డి. రెహమాన్, సలహాదారులుగా డి.మోహన్ రావు, జీ.సునీల్ రెడ్డి, కే.రాజేశ్వర్ రెడ్డి, బి.బిక్షపతి, టి.మాధవ రాయుడు, జి.సంగమేష్, గౌరవ అధ్యక్షులుగా డి. రవి కుమార్, ఉపాధ్యక్షులుగా, పవన్ కుమార్, మనోహర్, కె. సుబ్బారావు . కార్యదర్శులుగా లక్ష్మారెడ్డి, సుధాకర్, కుమ్మరి రాజు, కమిటీ సభ్యులుగా మహేందర్, నాగరాజు, ప్రభాకర్, ప్రశాంత్, సత్యనారాయణ, సంతోష్ కుమార్ తదితరులు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.బాలరాజు, వై.విశాల్ యాదవ్ లు మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కృషి చేయనునట్లు వారు తెలిపారు. భవిష్యత్తులో కూడా మల్కాజిగిరి సర్కిల్లో పని చేస్తున్నటువంటి జర్నలిస్టులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వారి సమస్య పరిష్కరించేందుకు ముందుంటామని వారు తెలిపారు. ఇప్పటికే మల్కాజిగిరిలో పని చేస్తున్నటువంటి విలేకరులకు ఈఎస్ఐ లాంటి ఆరోగ్య విధానాన్ని మొదటిసారి ప్రెస్ క్లబ్ అందించింది, అదే విధంగా ప్రమాదాలకు గురైన విలేకరులకు ఆర్థిక సహాయంగా నిలబడిందని, దీని కోసం అందరి సహాయ సహకారాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి విలేకరులు పాల్గొన్నారు.

25-10-25 Samayam_Layout 1 10/25/2025 4:12 AM Page 11



# మొదలు కాబోతున్న టీ20 సిరీస్

భారత్ – ఆస్ట్రేలియా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరుగుతోంది. ఇప్పటికే భారత్ రెండింటిలో ఓడిపోయి సిరీస్ వదులుకుంది. శనివారం ఆఖరి వన్డే ఆడబోతోంది. దీని తరువాత, రెండు జట్ల మధ్య టీ20 సిరీస్ కూడా జరగనుంది. భారత్-ఆస్ట్రేలియా మధ్య టీ20 సిరీస్ అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో జరిగే మొదటి మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. టీ20 సిరీస్‌లో భారత జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్ కోసం కొంతమంది ఆటగాళ్ళు వన్డే సిరీస్ తర్వాతే టీ20 జట్టులో భాగమవుతారు.

మిగిలిన ఆటగాళ్లు టీ20 సిరీస్ ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రాకు చేరుకున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత వన్డే జట్టుకు రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు జరిగాయి. టీమ్ ఇండియా రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయింది. ఆస్ట్రేలియా ఈ సిరీస్‌లో 2-0 తో ఆధిక్యంలో ఉంది. వన్డే సిరీస్‌లో చివరి మూడవ మ్యాచ్ సిడ్నీలో శనివారం జరగనుంది. కెప్టెన్‌గా తొలి టెస్టు సిరీస్‌లో మంచి ఆటతీరుతో ఆకట్టుకున్న శుభ్‌మన్‌గిల్ వన్డే కెప్టెన్‌గా ప్రూవ్ చేసుకోలేకపోయాడు. జరిగిన రెండు మ్యాచ్‌లలో మొదటి మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో ఓడిపోయారు. టాప్ ఆర్డర్ మొత్తం ఫెయిల్ అయ్యింది. రెండో మ్యాచ్‌లో బ్యాటింగ్ బౌలింగ్ ఫర్వాలేదనిపించినా ఫీల్డింగ్ లోపాలు కారణంగా మ్యాచ్‌ను జారవిడుచుకున్నారు. రెండు మ్యాచ్‌లలో కూడా కోహ్లీ పరుగులు చేయకుండానే పెవిలియన్ బాటపట్టాడు. మూడో మ్యాచ్‌లో గెలిచి




ఆత్మవిశ్వాసంతో టీ 20 మ్యాచ్ సిరీస్ ఆడాలని టీమిండియా చూస్తోంది. అంతే కాకుండా వన్డే సిరీస్ క్లీన్ స్వీప్ కాకుండా గెలిచేందుకు ప్లాన్‌లు వేస్తోంది.

**భారత జట్టు**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజు సామ్సన్ (వికెట్ కీపర్), రింకు సింగ్, వాషింగ్టన్ సుందర్.

**ఆస్ట్రేలియా జట్టు**

మిచ్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, టిమ్ డేవిడ్, బెన్ డ్వార్‌షూస్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), మాథ్యూ కుహ్నెమన్, మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.



## అందరి దృష్టి కోహ్లీ పైనే..

భారత్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఈ సిరీస్‌లో చివరి వన్డే మ్యాచ్ కోసం టీమిండియా సిడ్నీ చేరుకుంది. ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి మరోసారి టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ పైనే ఉంది. ఎందుకంటే, గత రెండు వన్డేల్లో కోహ్లీ పరుగుల ఖాతా తెరవకుండానే డకౌట్ అయ్యాడు. ఒకవేళ సిడ్నీలో జరిగే మూడవ వన్డేలో కూడా విరాట్ సున్నా పరుగులకే ఔటైతే, అనవసర రికార్డును తన పేరు మీద లిఖించుకునే ప్రమాదం ఉంది. భారత్-ఆస్ట్రేలియా సిరీస్‌లో విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు ఖాతా తెరవలేకపోయాడు. పెర్త్, ఆడిలైడ్ వన్డేలలో అతను సున్నా పరుగులకే ఔటయ్యాడు. ఒకవేళ విరాట్ కోహ్లీ సిడ్నీలో కూడా సున్నా పరుగులకే ఔటైతే, వన్డే క్రికెట్ చరిత్రలో వరుసగా మూడు సార్లు సున్నా పరుగులకే ఔటైన ఆరో భారత బ్యాట్స్‌మెన్‌గా నిలవనున్నాడు. ఈ జాబితాలో ఇప్పటికే సచిన్ టెండూల్కర్, సూర్యకుమార్ యాదవ్, అనిల్ కుంబ్లే, జహీర్ ఖాన్, ఇషాంత్ శర్మ వంటి దిగ్గజాలు ఉన్నారు. వన్డే క్రికెట్ చరిత్రలో ఏ భారత ఆటగాడు కూడా ఒకే సిరీస్‌లో వరుసగా మూడు సార్లు డకౌట్లు అయిన దాఖలాలు లేవు. ఒకవేళ సిడ్నీలో విరాట్ కోహ్లీ సున్నా పరుగులకే ఔటైతే, ఒకే వన్డే సిరీస్‌లో వరుసగా మూడు డకౌట్లు సాధించిన తొలి భారత ఆటగాడిగా చెత్త రికార్డును తన పేరిట లిఖించుకుంటాడు. విరాట్ కోహ్లీ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో మునుపటి ప్రదర్శన కూడా అంతగా బాగోలేదు. ఇది కోహ్లీ అభిమానులకు కాస్త ఆందోళన కలిగిస్తోంది. కోహ్లీ సిడ్నీలో ఆడిన 7 వన్డే మ్యాచ్‌లలో కేవలం 146 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 25 కంటే తక్కువగా ఉంది. ఈ పేలవమైన గణాంకాలు మూడో వన్డేపై ఒత్తిడిని పెంచుతున్నాయి. గత రెండు మ్యాచ్‌లలో కోహ్లీ రెండు వేర్వేరు బంతులకు ఔటయ్యాడు. బయటకు వెళ్తున్న బంతికి, అలాగే లోపలికి వస్తున్న బంతిని కూడా అర్థం చేసుకోలేక వికెట్ కోల్పోయాడు. వన్డే క్రికెట్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో సున్నా పరుగులకు ఔటైన ఆటగాళ్ల జాబితాలో పలువురు దిగ్గజాల పేర్లు ఉన్నాయి. సచిన్ టెండూల్కర్ (భారత్), రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా), టామ్ లాథమ్ (న్యూజిలాండ్), లాన్స్ క్లూజ్నర్ (దక్షిణాఫ్రికా), సూర్యకుమార్ యాదవ్ (భారత్), షోయబ్ మాలిక్ (పాకిస్థాన్) వంటి గొప్ప ఆటగాళ్లు కూడా ఈ డకౌట్ హ్యాట్రిక్‌ను నమోదు చేశారు.



## భారీ రికార్డుకు చేరువలో రోహిత్

భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న వన్డే సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లలో ఓటమి పాలైన టీమిండియా సిరీస్‌ను కోల్పోయింది. సిడ్నీలో జరిగే చివరి వన్డే మ్యాచ్‌లో ఓటమి నుంచి తప్పించుకొని, కనీసం పరువు నిలబెట్టుకోవాలని భారత్ చూస్తోంది. ఈ కీలక మ్యాచ్‌లో అందరి దృష్టి టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పైనే ఉంది. అడిలైడ్ వన్డేలో 73 పరుగులు చేసి ఫామ్‌లోకి వచ్చిన రోహిత్, సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో అద్భుతమైన రికార్డు కలిగి ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ ఒక భారీ రికార్డును కూడా తన పేరిట లిఖించుకునే అవకాశం ఉంది. రోహిత్ శర్మ గత మ్యాచ్‌లో 73 పరుగుల ఇన్నింగ్స్‌తో ఫామ్‌లోకి రావడంతో, సిడ్నీలో అతడి నుంచి అభిమానులు పెద్ద ఇన్నింగ్స్ ఆశిస్తున్నారు. సిడ్నీ మైదానంలో రోహిత్ శర్మ ఇప్పటికే 9 సిక్స్‌లు కొట్టాడు. శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య కూడా వన్డేల్లో ఈ మైదానంలో 9 సిక్స్‌లు సాధించాడు. రోహిత్ శర్మ ఈ చివరి వన్డేలో కేవలం ఒక సిక్స్ కొడితే, సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో వన్డేలలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన ఆసియా క్రికెటర్‌గా అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకుంటాడు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో రోహిత్ శర్మ వన్డేల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. అందుకే ఈ మైదానం రోహిత్‌కు బాగా కలిసొచ్చిందని చెప్పవచ్చు. రోహిత్ ఈ మైదానంలో ఆడిన 5 వన్డే మ్యాచ్‌లలో ఏకంగా 333 పరుగులు సాధించాడు. అతని బ్యాటింగ్ సగటు 66.60 గా ఉంది. ఇందులో ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. సిడ్నీలో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ రోహిత్ శర్మనే. ఈ జాబితాలో రోహిత్ తర్వాత సచిన్ టెండూల్కర్ 52కు పైగా సగటుతో 315 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ సిడ్నీలో అద్భుతంగా రాణిస్తే, విరాట్ కోహ్లీ రికార్డు మాత్రం ఇక్కడ పేలవంగా ఉంది. విరాట్ కోహ్లీ ఈ మైదానంలో ఆడిన 7 మ్యాచ్‌లలో కేవలం 24.33 సగటుతో 146 పరుగులు మాత్రమే చేశాడు. ఇక్కడ అతను ఒకే ఒక్క హాఫ్ సెంచరీని నమోదు చేయగలిగాడు. ముఖ్యంగా ఈ సిరీస్‌లో కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌లలో సున్నా పరుగులకే ఔటయ్యాడు. ఈ ఫామ్ సమస్య కారణంగా సిడ్నీలో కోహ్లీ ప్రదర్శన ఎలా ఉంటుందో చూడాలి. సిరీస్‌లో వరుసగా రెండు మ్యాచ్‌లలో ఓడిపోయిన భారత్, చివరి వన్డే గెలిచి కనీసం పరువు నిలబెట్టుకోవాలని చూస్తోంది. ఈ మ్యాచ్‌లో కూడా భారత్ ఓడితే, ఆస్ట్రేలియా సిరీస్‌ను 3-0తో వైట్‌వాష్ చేస్తుంది. ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లలో ఆస్ట్రేలియా ఇంతకుముందు భారత్‌ను క్లీన్ స్వీప్ చేయలేదు. సిడ్నీలో భారత్ రికార్డు కూడా ఆందోళన కలిగిస్తోంది. ఈ మైదానంలో భారత్, ఆస్ట్రేలియాతో ఆడిన 19 వన్డే మ్యాచ్‌లలో కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. ఈ గణాంకాలు ఆఖరి మ్యాచ్‌లో ఒత్తిడిని పెంచుతున్నాయి.



## వైడ్ బాల్స్‌పై కొత్త రూల్

క్రికెట్‌లో బౌలర్లు, బ్యాట్స్‌మెన్‌లకు మరింత బ్యాలెన్స్ తీసుకురావడానికి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఎప్పటికప్పుడు కొత్త నిబంధనలను ప్రవేశపెడుతోంది. తాజాగా, వైడ్ బాల్ నియమంలో ఒక కీలక మార్పు తీసుకొచ్చింది. ఈ కొత్త నిబంధన ప్రకారం.. ఇప్పుడు లెగ్ సైడ్ వైపు వెళ్లే ప్రతి బంతిని వైడ్‌గా ప్రకటించరు. ఈ మార్పు బౌలర్లకు కొంచెం ఉపశమనం కలిగించనుంది. క్రికెట్ ఫార్మాట్‌లలో వైడ్ బాల్ నియమం బౌలర్‌లకు కఠినంగా ఉండేది. ముఖ్యంగా లెగ్ సైడ్ బయటకు వెళ్లే బంతులు చాలా వరకు వైడ్‌గా ప్రకటించబడేవి. కానీ ఇప్పుడు ఆ నిబంధన మారింది. గతంలో బ్యాట్స్‌మెన్ ఆఫ్ స్టంప్‌కు వెలుపల ఉండేలా ఒక గైడ్‌లైన్ ఉండేది. దాని ప్రకారం అంపైర్ వైడ్ నిర్ణయం తీసుకునేవారు. ఇప్పుడు అలాంటిదే ఒక గైడ్‌లైన్‌ను బ్యాట్స్‌మెన్ లెగ్ సైడ్ వైపు కూడా ఏర్పాటు చేశారు. బంతి ఈ లెగ్ సైడ్ గైడ్‌లైన్ లోపల ఉంటే, అది వైడ్‌గా పరిగణించబడదు. గైడ్‌లైన్‌కు వెలుపల వెళ్లే బంతులను మాత్రమే వైడ్‌గా ప్రకటిస్తారు. బ్యాట్స్‌మెన్ క్రీజ్‌లో కదులుతూ బౌలర్‌ను గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేసినప్పుడు, బౌలర్ విసిరిన బంతి లెగ్ సైడ్ వైడ్ అవుతుండేది. ఈ కొత్త నియమం ద్వారా బౌలర్‌లు అలాంటి వైడ్ బాల్స్ నుంచి కాస్త ఉపశమనం పొందనున్నారు. వన్డే క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్‌లకు పరుగులు చేయడం కష్టంగా మారుతుండటానికి రెండు కొత్త బంతుల నియమం కూడా ఒక కారణం. ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో 34 ఓవర్ల వరకు రెండు కొత్త బంతులతో ఆడతారు. ఆ తరువాత మిగిలిన 16 ఓవర్లకు (డెత్ ఓవర్స్) ఒకే బంతిని ఉపయోగిస్తారు. గతంలో మ్యాచ్ మొత్తానికి ఒకే బంతిని వాడేవారు. దీనివల్ల బంతి పాతబడి రివర్స్ స్వింగ్ అయ్యే అవకాశం ఉండేది. కానీ, రెండు కొత్త బంతుల వల్ల 34 ఓవర్ల వరకు రివర్స్ స్వింగ్ రావడం కష్టమవుతోంది. ఇది డెత్ ఓవర్లలో బౌలర్‌లకు కొంత ఇబ్బంది కలిగిస్తుంది. బౌండరీ వద్ద క్యాచ్‌లు పట్టే సమయంలో ఉన్న నియమంలో కూడా ఐసీసీ మార్పు చేసింది. ఫీల్డర్ బౌండరీ వెలుపల నుంచి బంతితో సంబంధం కలిగి ఉంటే ఆ క్యాచ్ చెల్లదు. ఫీల్డర్ బౌండరీ వెలుపల ఉన్నప్పటికీ, బంతిని ఒకసారి మాత్రమే బౌండరీ లోపలికి ఎగరవేసి, ఆ తరువాత లోపలికి వచ్చి క్యాచ్ అందుకోవచ్చు. అయితే, ఈ ప్రక్రియలో బంతితో ఫీల్డర్ శరీరానికి రెండోసారి టచ్ అయితే అది బౌండరీగా పరిగణించబడుతుంది. ఈ నియమం ద్వారా క్యాచ్‌లు పట్టడంలో క్లారిటీ పెరుగుతుంది.

## స్మృతి మంధానా సెంచరీతో రికార్డుల మోత

భారత మహిళల క్రికెట్ జట్టు ఐసీసీ వన్డే ప్రపంచ కప్‌లో మూడు ఓటముల తరువాత విజయం సాధించింది. డి.వై పాటిల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన గ్రూప్ స్టేజీ మ్యాచులో న్యూజిలాండ్‌పై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ స్మృతి మంధానా సెంచరీతో చెలరేగి పలు రికార్డులు తన పేరిట లిఖించుకుంది. మంధానా 95 బంతుల్లో 109 పరుగులు చేసి 10 ఫోర్లు, 4 సిక్సర్లు బాదింది. ఈ ఇన్నింగ్స్‌తో స్మృతి మహిళల వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకుంది. ఆమెతో పాటు మరో ఓపెనర్ ప్రతీకా రావల్ సెంచరీ ఇన్నింగ్స్‌లతో టీమ్ ఇండియా సెమీ స్ వైపు అడుగులు వేసింది. స్మృతి మంధానా ఈ అద్భుతమైన సెంచరీతో పలు రికార్డులు సాధించింది. తన వన్డే కెరీర్‌లో స్మృతి మంధానా 14వ సెంచరీ సాధించింది. దీంతో మంధానా న్యూజిలాండ్ సూజీ బేట్స్ (13 సెంచరీలు)ను అధిగమించి ఆస్ట్రేలియా బ్యాటర్ మెగ్ లానింగ్ (15 సెంచరీలు) తర్వాత రెండో స్థానానికి చేరుకుంది. అంతర్జాతీయ క్రికెట్ ఫార్మాట్‌లలో స్మృతి మంధానాకు (టెస్ట్, వన్డే, టీ20) మొత్తం 17వ సెంచరీ ఇది. ఈ ఘనతతో ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో సెంచరీల పరంగా మెగ్ లానింగ్‌తో సమానంగా నిలిచింది. ప్రపంచ కప్ 2025లో ఇది మొదటి సెంచరీ, కాగా మొత్తం ప్రపంచ కప్‌లలో స్మృతి మంధానాకు ఇది మూడో సెంచరీ. ఈ సెంచరీతో వరల్డ్ కప్ శతకాలలో ఆమె భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో సమానంగా నిలిచింది. మంధానా తన ఓపెనింగ్ భాగస్వామి ప్రతీకా రావల్‌తో కలిసి 212 పరుగులు జోడించి మహిళల ప్రపంచ కప్‌లో భారత్ తరపున అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం సైతం నెలకొల్పింది. ఈ ఏడాది స్మృతి మంధానా ఇప్పటివరకు 29 సిక్సర్లు కొట్టింది. ఆమె 2017లో 28 సిక్సర్లు కొట్టిన దక్షిణాఫ్రికాకు చెందిన లిజెల్ లీ రికార్డును బద్దలు కొట్టింది.




## ఆస్ట్రేలియా జట్టులో అనూహ్యంగా కీలక మార్పులు

### కీలక ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చే అవకాశం

భారత్‌తో జరగబోయే చివరి వన్డే మ్యాచ్, తదుపరి టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టులో అనూహ్యంగా కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా యాషెస్ సిరీస్ సన్నాహాల కోసం కొందరు కీలక ఆటగాళ్లకు విశ్రాంతి ఇవ్వడంతో ఈ మార్పులు అనివార్యమయ్యాయి. ఈ మార్పుల మధ్య స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ తిరిగి జట్టులోకి రావడంతో భారత్‌కు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఇంగ్లాండ్‌తో నవంబర్ 21 నుంచి ప్రారంభమయ్యే యాషెస్ టెస్ట్ సిరీస్‌కు సిద్ధమయ్యేందుకు ఆస్ట్రేలియా జట్టు యాజమాన్యం కీలక ఆటగాళ్లను షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్‌లు ఆడాలని సూచించింది. ఈ వ్యూహంలో భాగంగానే మార్నస్ లబుషేన్ చివరి వన్డేకు ముందే జట్టు నుంచి వైదొలిగాడు. జోష్ హేజిల్‌వుడ్ (మొదటి 2 టీ20 మ్యాచ్‌లు), షాన్ అబాట్ (మొదటి 3 టీ20 మ్యాచ్‌లు) కూడా తమ నిర్ణీత మ్యాచ్‌లు ఆడిన తర్వాత టెస్ట్ క్రికెట్ సన్నాహాల కోసం టీ20 జట్టు నుండి విరామం తీసుకుంటారు. మణికట్టు గాయం కారణంగా సెప్టెంబర్‌లో



న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌కు దూరమైన ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ పూర్తిగా కోలుకున్నాడు. భారత్‌తో జరిగే టీ20 సిరీస్‌లోని చివరి మూడు మ్యాచ్‌లలో అతను జట్టులో భాగం కానున్నాడు. దీంతో పాటు పశ్చిమ ఆస్ట్రేలియాకు చెందిన యువ ఫాస్ట్ బౌలర్ మహ్లీ బియర్డ్‌మ్యాన్‌కు టీ20 జట్టులో చోటు దక్కింది. అది అతని అంతర్జాతీయ అరంగేట్రంగా నిలిచే అవకాశం ఉంది. మాక్స్‌వెల్‌తో పాటు బెన్ ద్వార్షుయిస్, జోష్ ఫిలిప్, మహ్లీ బియర్డ్‌మ్యాన్ టీ20 స్క్వాడ్‌లో చేర్చబడ్డారు. వన్డే జట్టులో మార్పులు: లబుషేన్ నిష్క్రమణతో, జాక్ ఎడ్వర్డ్స్, మ్యాట్ కుహ్నెమన్‌లను వన్డే జట్టులోకి తీసుకున్నారు. సిడ్నీలో జరిగే చివరి వన్డే మ్యాచ్ కోసం జోష్ ఇంగ్లిస్ తిరిగి వచ్చే అవకాశం ఉంది. న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో మాక్స్‌వెల్ స్థానంలో ఆడిన జోష్ ఫిలిప్ ఈ టీ20 సిరీస్‌లో కూడా జట్టులో ఉన్నాడు. బెన్ ద్వార్షుయిస్ నాలుగో, ఐదో టీ20 మ్యాచ్‌లకు జట్టులో చేరతాడు. పాట్ కమిన్స్ వెన్నునొప్పి, కామెరాన్ గ్రీన్ శస్త్రచికిత్స తర్వాత నెమ్మదిగా కోలుకుంటున్న నేపథ్యంలో షాన్ అబాట్, మైఖేల్ నెసర్, బ్రెండన్ డోగెట్ వంటి ఫాస్ట్ బౌలర్లను ఆస్ట్రేలియా తమ బౌలింగ్‌ను బలోపేతం చేసుకోవడానికి సిద్ధం చేస్తోంది.

భారత్‌తో చివరి వన్డే జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, అలెక్స్ కేరీ, కూపర్ కాన్లీ, జాక్ ఎడ్వర్డ్స్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమన్, మిచెల్ ఓవెన్, జోష్ ఫిలిప్ (వికెట్ కీపర్), మ్యాట్ రెన్షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.

25-10-25 Samayam_Layout 1 10/25/2025 4:13 AM Page 12





# శ్రీలంకలో పెద్ది పాట షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం పెద్ది కోసం శ్రీలంకకు బయల్దేరారు. 'ఉప్పెన' ఫేమ్ డైరెక్టర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. సినిమా షూటింగ్ కోసం హీరో రామ్ చరణ్ మరియు డైరెక్టర్ బుచ్చి బాబు సానా శ్రీలంకకు బయల్దేరారు. సమాచారం ప్రకారం, రేపటి నుండే అక్కడ పెద్ది షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ శ్రీలంక షెడ్యూల్‌లో, టీమ్ పెద్ది కొన్ని కీలకమైన సన్నివేశాలను, ఒక పాటను చిత్రీకరించనుంది. శ్రీలంకలోని అద్భుతమైన లొకేషన్లలో హీరో చరణ్, హీరోయిన్ జాన్వీ కాంబినేషన్లో ఈ పాటను షూట్ చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేసింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా మ్యూజికల్ అప్‌డేట్ గురించి కూడా ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. శ్రీలంకలో ఈ షూటింగ్ షెడ్యూల్ చురుకుగా పూర్తి చేసిన వెంటనే, ఈ సినిమా నుండి మొదటి సింగిల్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ఎలాన్ చేస్తున్నారు. విశేషమేమిటంటే, ఈ మొదటి సింగిల్ పాటలో శ్రీలంకలో చిత్రీకరించిన అద్భుతమైన విజువల్స్‌ను జత చేయనున్నారు. దీంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# రాజమౌళి-మహేశ్ బాబుల మూవీ

## మ్యూజిక్ సెషన్ మొదలయ్యిందన్న కాలభైరవ

ఎస్ఎస్ఎంబి 29 ప్రస్తుతం భారతీయ సినీ ఇండస్ట్రీలో క్రేజీ ప్రాజెక్ట్. మహేశ్‌బాబు కథానాయకుడిగా అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ అడ్వెంచర్ మూవీ ఇది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీకి సంబంధించి ఎప్పుడెప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు కాల భైరవ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఆయన స్వరాలు సమకూర్చిన 'మోగ్లీ' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించి అప్‌డేట్‌ను ఇచ్చారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి సంగీత కార్యక్రమాలు మొదలైనట్లు తెలిపారు. నాన్నగారి సినిమాల్లో వర్క్ ఉంటే, కచ్చితంగా చెబుతారు. ముఖ్యంగా రికార్డింగ్ సెషన్స్‌కు వెళ్తా. ఎస్ఎస్ఎంబి 29కు సంబంధించి కూడా మ్యూజిక్ పనులు ఇటీవల మొదలయ్యాయి. నేను కూడా అందులో భాగమయ్యా అని అన్నారు. దీంతో మహేశ్ అభిమానులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ మూవీకి సంబంధించి అసలైన అప్‌డేట్ నవంబరులో రానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టైటిల్‌ను వెల్లడించడంతో పాటు, ఓ వీడియోను కూడా విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులను కూడా పూర్తి చేశారట. హైదరాబాద్ వేదికగా ప్రెస్‌మీట్ లేదా ఈవెంట్‌ను నిర్వహించి వీడియోను విడుదల చేయనున్నారు. అప్పుడే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం అనువైన వేదిక కోసం చిత్ర బృందం శోధన మొదలు పెట్టింది. నెలాఖరులోగా దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. వారణాశి నేపథ్యంగా సాగే కథతో రాజమౌళి దీన్ని తీర్చిదిద్దుతున్నారు.





# నవంబర్ 5న రాజాసాహెబ్ ఫస్ట్ సింగిల్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హార్రర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన రాజాసాబ్ ఫస్ట్ గ్లిమ్స్, ట్రైలర్ కు భారీ స్పందన వచ్చింది. రెబల్ స్టార్ బర్త్ డే సందర్భంగా ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేస్తారని సంగీత దర్శకుడు తమన్ ఆ మధ్య హింట్ ఇచ్చాడు కానీ ఎటువంటి అప్డేట్ ఇవ్వకుండా జస్ట్ పోస్టర్ తో సరిపెట్టారు మేకర్స్. దాంతో ఫ్యాన్స్ కాస్త డిజప్పోయింట్ అయ్యారు. కనీసం ఫస్ట్ సింగిల్ రిలీజ్ ఎప్పుడు ఉంటుందని డేట్ కూడా చెప్పలేదని సోషల్ మీడియాలో కామెంట్స్ చేసారు. తాజాగా పీపుల్స్ మీడియా నిర్మించిన మరో సినిమా మోగ్లీ ఫస్ట్ సింగిల్ లాంచ్ లో నిర్మాత విశ్వప్రసాద్ మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ' రాజాసాబ్ ఫస్ట్ సింగిల్ ను నవంబరు 5న రిలీజ్ చేస్తాము. అలాగే జనవరి 9న వరల్డ్ వైడ్ గా సినిమా రిలీజ్ అవుతుంది. రిలీజ్ కు ముందు రాజాసాబ్ సెకండ్ ట్రైలర్ ను రిలీజ్ చేస్తాం' అని అన్నారు. రెబల్ స్టార్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఫస్ట్ సింగిల్ అప్డేట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.

# బాలయ్యతో గోపీచంద్ మలినేని మూవీ

## నవంబర్ 7న పూజా కార్యక్రమాలతో మొదలు



బాలయ్యకు వీరసింహా రెడ్డి వంటి సూపర్ హిట్ సినిమాను అందించిన గోపీచంద్ మలినేనితో మరో సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. రాయలసీమ నేపధ్యంలో వీరసింహా రెడ్డితో సూపర్ హిట్ ఇచ్చిన గోపీచంద్ మలినేని ఈ సారి సరికొత్త ప్రయోగానికి రెడీ అవుతున్నాడు. ఈ సినిమాపై ఇప్పటి నుండి అభిమానుల్లో అంచనాలు ఓ రేంజ్ లో ఉ న్నాయి. ఈ పవర్ఫుల్ కాంబోను అత్యంత భారీ బ్జడెట్ పై వృద్ధి సినిమాస్ బ్యానర్ లో సతీష్ కిలారు నిర్మించనున్నారు. ఎన్‌బికె111 టైటిల్ తో తెరకెక్కుస్తున్న ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లేందుకు ముహూర్తం ఫిక్స్ అయింది. నవంబరు 7 తారీఖున ఈ సినిమాను పూజా కార్యక్రమాలతో షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నారు. మాస్ యాక్షన్ అంశాలతో పాటు సినిమా రెండు వేరు వేరు కాలాలకు చెందిన హిస్టారికల్ స్టోరీ అని చరిత్రను.. వర్తమానాన్ని ముడిపెడుతూ ఎపిక్ స్టోరీని రెడీ చేసినట్టు తెలుస్తోంది. ఒకరకంగా టైమ్ ట్రావెల్ లాంటి కథలా ఉంటుందని బాలయ్యను మునుపెన్నడు చూడని విధంగా పవర్ఫుల్ గా ఉండబోతుందట అందుకు తగ్గట్టే దర్శకుడు కొన్ని రోజుల క్రితం మొరాకోలో అనౌన్స్‌మెంట్ షూటింగ్ కూడా ఫినిష్ చేసాడు దర్శకుడు గోపీచంద్. టెక్నికల్ టీమ్ విషయంలోను ఈ సారి ఎక్కడ కంప్రమైజ్ కావడం లేదు మేకర్స్. ఈ సినిమాకు సీనిమాటోగ్రాఫర్ గా కాంతార కు పని చేసిన అర్విండ్ కశ్యప్ ను తీసుకున్నారు. ఇక సంగీత దర్శకుడిగా బాలయ్య ఆస్థాన వాయిద్యుడు తమన్ వర్క్ చేయబోతున్నారు. బాలయ్య కెరీర్ లో ఈ సినిమా బెస్ట్ వర్క్ ఫిల్మ్ అవుతుందని ఈ చిత్ర కథ తెలిసిన కొందరు టాలీవుడ్ సిర్కిల్స్ లో చెప్పుకుంటున్నారు.

# ఓటిటిలోకి వచ్చేస్తున్న ఇడ్లికొట్టు




ధనుష్ , నిత్యా మేనన్ జంటగా నటించిన చిత్రం 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబరు 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తన వ్యక్తిత్వం కోసం ఉద్యోగాన్ని వదిలి.. తండ్రి వారసత్వంగా ఇడ్లీ కొట్టు నడిపే సాధారణ వ్యక్తి పాత్రలో ధనుష్ కనిపించారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందడం, విజయవంతమైన 'తిరు' తర్వాత ధనుష్, నిత్యామేనన్ కలిసి నటించడంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే, ఆ స్థాయి వినోదాన్ని మాత్రం అందించలేకపోయింది. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. అక్టోబరు 29వ తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు ఓటీటీ సంస్థ పోస్టర్‌ను పంచుకుంది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంఛైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా?శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది?మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి?మీరాతో అతని పెళ్లి జరిగిందా? అన్నది చిత్ర కథ.

# 31న ఓటిటిలోకి కొత్తలోక

చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాసింది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిందీ సినిమా. ఈ మూవీ ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని అభిమానులు ఎదురుచూశారు. తాజాగా వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ జియో హాట్‌స్టార్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అక్టోబర్ 31 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. తెలుగు, మలయాళం, తమిళ, హిందీతో పాటు బెంగాలీ, మరాఠీలలోనూ ఇది స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. చంద్ర అలియాస్ నీలి (కల్యాణి ప్రియదర్శన్) అతీంద్రియ శక్తులు కలిగి ఉంటుంది. ఒక మిషన్‌లో ఆమె త్రుటిలో శత్రువుల నుంచి తప్పించుకుంటుంది. దీంతో చంద్ర స్వీడన్ నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యి తన గురించి ఎవరికీ తెలియకుండా ఒక కేఫ్‌లో పనిచేస్తూ ఉంటుంది. ఆమె పక్కింట్లో ఉండే సన్నీ (నస్లేన్) ఆమెతో స్నేహం పెంచుకుంటాడు. మరోవైపు ఇన్‌స్పెక్టర్ నాచియప్ప గౌడ (శాండి మాస్టర్), అతడి బాస్ మానవ అవ-యవాల అక్రమ రవాణా చేస్తుంటారు. అనుకోకుండా తారసపడిన చంద్రపై నాచియప్పకు అనుమానం కలుగుతుంది. మరి ఆ తర్వాత అతడు ఏం చేశాడు? అసలు చంద్ర ఎవరు..? ఆమెను చూసి సన్నీ ఎందుకు అంతగా భయపడ్డాడు? అనేది చిత్ర కథ. ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్లకు పైగా వసూలు చేసింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**